manavishwam.com

మన విశ్వం

VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

తెలుగు వార్తా దినపత్రిక

MANAVISHWAM TELUGU DAILY

మంచిమాట

మంచిమాట దానం లాంటిది,
ప్రతిఫలంగా పుణ్యాన్ని అందిస్తుంది.
చెడ్డమాట అప్పులాంటిది, ప్రతిగా
వడ్డీ చెల్లించాల్సి వస్తుంది.

వరంగల్ | సంపుటి : 01 | సంచిక : 153 | శనివారం, నవంబర్ 28 2026 | పేజీలు - 8 | వెల : 5/-

పర్యావరణ పరిరక్షణకు
పెద్దపీట

- ప్రకృతిని కాపాడటం.. పెట్టుబడులను ఆకర్షించడం ప్రభుత్వ లక్ష్యం
- సహజ వనరుల సంరక్షణలో వెనక్కి తగ్గేది లేదు
- చెరువుల పునరుద్ధరణ, కాలుష్య నియంత్రణకు ప్రత్యేక చర్యలు
- క్లైమేట్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,నవంబర్ 27 : పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావడంతో పాటు ప్రకృతి సంపదను కాపాడుకోవడం కూడా ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని వెల్లడించారు. శుక్రవారం హైదరా బాద్‌లో నిర్వహించిన క్లైమేట్ కాంక్లేవ్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. భావితరాలకు సహజ వనరులను అందించేం దుకు ప్రభుత్వం కట్టుబడి మిగతా2లో...

లోక్‌సభ స్థానాలు 50 శాతం పెంపునకు
కేంద్రం నిర్ణయం

- ప్రస్తుతం 543గా ఉన్న స్థానాలు 850కి చేరే అవకాశం
- రాష్ట్రాల మధ్య ప్రస్తుత సీట్ల నిష్పత్తి 2051 వరకు కొనసాగింపు ప్రతిపాదన
- డీలిమిటేషన్‌తో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు ముడిపెట్టి రాజ్యాంగ సవరణకు కసరత్తు
- నవంబర్ 30 నుంచి పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు



న్యూఢిల్లీ,నవంబర్ 27 : లోక్‌సభతో పాటు రాష్ట్రాల శాసనసభల్లోనూ సభ్యుల సంఖ్యను 50 శాతం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపా దించింది. రాష్ట్రాల మధ్య ప్రస్తుతం కొనసాగుతున్న లోక్‌సభ స్థానాల పంపిణీ నిష్పత్తిని మరో 25 ఏళ్లపాటు, అంటే 2051 వరకు కొనసా గించాలని నిర్ణయించింది. నియోజకవర్గాల పునర్విభ జన ప్రక్రియతో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలును ముడిపెట్టి రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకురావాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ మిగతా2లో...

డిప్యూటీ మేయర్,
వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు

- ఉదయం 11 గంటలకు పరోక్ష ఎన్నికల నిర్వహణ
- నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

వివరాలు 2లో

పట్టణ ఎన్నికల్లో 63.44
శాతం పోలింగ్

- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా
- 23 పట్టణ స్థానిక సంస్థల్లో ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్
- ఈ నెల 30న ఓట్ల లెక్కింపు



వివరాలు 2లో

డీలిమిటేషన్‌పై విపక్షాల
ఉమ్మడి వ్యూహం

- నేడు ఇండియా కూటమి కీలక భేటీ
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చ
- కూటమితో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలకూ ఆహ్వానం



వివరాలు 2లో

గంధమల్ల ప్రాజెక్టు ఏడాదిలో
పూర్తి చేస్తాం

- రైతులకు సాగునీటి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఆలేరు అభివృద్ధికి రూ.3 వేల కోట్లకు పైగా నిధులతో పనులు
- ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇప్పించేందుకు కృషి చేస్తా: కోమటిరెడ్డి



వివరాలు 2లో

డ్రగ్స్ రహిత భారత నిర్మాణానికి
మహా పాదయాత్ర

40 కిలోమీటర్ల మేర సాగిన కిషన్‌రెడ్డి పాదయాత్ర
మూడు రోజుల కార్యక్రమానికి యువత, విద్యార్థులు, సినీ ప్రముఖుల మద్దతు
మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చిరంజీవి పిలుపు



వివరాలు 2లో

ఇందిరమ్మ ఇళ్ల పనులు
త్వరగా పూర్తి చేయాలి

వెలుగుమట్లలో 310 ఇళ్ల నిర్మాణాల పరిశీలన
మిగిలిన పనులను పది రోజుల్లో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశం
త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం



వివరాలు 2లో



అమెరికాలో బాంబ్
సైక్లోన్ బీభత్సం

- భారీ వర్షాలు, ఈదురుగాలులతో అతలాకుతలమైన పలు రాష్ట్రాలు
- 9 లక్షలకుపైగా ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిపివేత

గురుకుల విద్యార్థుల
క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం

- రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- డిసెంబరు 11 నుంచి గ్రామగ్రామాన ఖేలో ఇండియా ఉత్సవాలు
- తెలంగాణను దేశంలోనే అగ్రగామి క్రీడా రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



వివరాలు 2లో

లోక్‌సభ స్థానాలు 50 శాతం పెంపునకు కేంద్రం నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు సమాచారం. ప్రస్తుతం 543 స్థానాలున్న లోక్‌సభలో 50 శాతం పెంపు జరిగితే సభ్యుల సంఖ్య సుమారు 850కి చేరే అవకాశం ఉంది. రాష్ట్రాల మధ్య సీట్ల పంపిణీలో ప్రస్తుతం ఉన్న నిష్పత్తిని యథాతథంగా కొనసాగించాలని ప్రతిపాదించారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా నిర్ణయించిన రాష్ట్రాల ప్రాతినిధ్య నిష్పత్తిని మరో 25 ఏళ్లపాటు కొనసాగించడం ద్వారా జనాభా పెరుగుదల ఆధారంగా రాష్ట్రాల మధ్య సీట్ల పంపిణీలో మార్పులు రాకుండా చూడాలని కేంద్రం భావిస్తోంది. ముఖ్యంగా జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్ వల్ల రాజకీయ ప్రాతినిధ్యంలో నష్టం జరగకుండా ఈ ప్రతిపాదన తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని 2029 ఎన్నికల నాటికి అమలు చేయాలన్నది కేంద్రం లక్ష్యంగా కనిపిస్తోంది. ఇందుకోసం జనగణన, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయాలని ప్రతిపాదిస్తోంది. ఈ అంశాలపై చర్చించేందుకు నవంబర్ 30 నుంచి లోక్‌సభ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. డిసెంబర్ 2న రాజ్యసభ సమావేశం కానుంది. **ప్రతిపక్షాల అభ్యంతరాలు** కేంద్ర ప్రతిపాదనలపై ప్రతిపక్షాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. డీలిమిటేషన్ అంశంపై ఉమ్మడి కార్యాచరణ రూపొందించేందుకు ఇండియా కూటమి శనివారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశం కానుంది. కేంద్ర ప్రతిపాదనలను వ్యతిరేకించాలని చర్చించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. మహిళా రిజర్వేషన్ల అమలుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టాల్సిన అవసరం లేదని బీజేడీ అభిప్రాయపడింది. ప్రస్తుత 543 లోక్‌సభ స్థానాల పరిధిలోనే మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయవచ్చని పేర్కొంది. మరోవైపు డీలిమిటేషన్ బిల్లును ప్రస్తుత రూపంలో అంగీకరించబోమని సీపీఐ ఎంపీ పి. సంతోష్‌కుమార్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ పేరుతో రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా నియోజకవర్గాల స్వరూపాన్ని మార్చే ప్రమాదం ఉందని ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్లను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవద్దని సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ విమర్శించారు. ఈ ప్రతిపాదనలపై పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కీలక చర్చ జరిగే అవకాశం ఉంది.

పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఉందని, ఈ క్రమంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో తెలంగాణకు ప్రత్యేకమైన చరిత్ర, వారసత్వం ఉన్నాయని గుర్తుచేశారు. కాకతీయుల కాలం నుంచి కొమరం భీం వరకు ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని చాటిచెప్పిన గొప్ప సంప్రదాయం మనకుందని అన్నారు. హైదరాబాద్‌లో ఒకప్పుడు 1,300 చెరువులు ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య 700కు తగ్గిపోయిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు కోసమే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంబర్‌పేట బతుకమ్మ కుంట, హైటెక్ సిటీలోని తుమ్మిడికుంటను కబ్జాల నుంచి విడిపించి పునరుద్ధరించినట్లు వివరించారు. మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టును కూడా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల పునరావాసాన్ని దృష్టిలో పెట్టుకుని చేపట్టినట్లు పేర్కొన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో హైదరాబాద్‌లో భారీ వర్షాలు, వరదల ముప్పు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని, రానున్న ఎనిమిది నెలలు వర్షాలు తక్కువగా కురిసే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు నగరంలోని కాలుష్యకారక పరిశ్రమలను తరలించామని, బస్సులు, ఆటోలను విద్యుత్ వాహనాలుగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. సంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహిస్తున్నామని, ఆహార, ఔషధ కల్తీని అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణలోనూ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వివరించారు. పర్యావరణ పరిరక్షణ అనేది ఒక్క ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు, సంస్థలు, పారిశ్రామికవేత్తలు కూడా భాగస్వాములు కావాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్, వాటర్‌మ్యాన్ రాజేంద్రసింగ్, పద్మశ్రీ చింతల వెంకట్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత భారత

నిర్మాణానికి మహాపాదయాత్ర

హైదరాబాద్,నవంబర్ 27 : దేశంలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి చేపట్టిన 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' మహాపాదయాత్ర శుక్రవారం ముగిసింది. నవంబర్ 25న అంబర్‌పేటలోని మహంకాళి ఆలయం వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్ర మూడు రోజుల పాటు నగరంలోని పలు ప్రాంతాల మీదుగా సుమారు 40 కిలోమీటర్లు సాగి జూబ్లీహిల్స్‌లో ముగిసింది. యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, సినీ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక సందేశానికి మద్దతు తెలిపారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ మైదానంలో నిర్వహించిన సభలో మెగాస్టార్ చిరంజీవి, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్, ఏఐజీ ఆస్పత్రుల వ్యవస్థాపకుడు డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ శక్తిని దేశాభివృద్ధికి వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర రాజకీయాలకు అతీతంగా నిర్వహించామని,

అన్ని వర్గాల ప్రజల నుంచి స్వచ్ఛందంగా మద్దతు లభించిందని తెలిపారు. చిరంజీవి మాట్లాడుతూ యువత తలుచుకుంటే సమాజంలో గొప్ప మార్పు తీసుకురాగలరని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని, దేశ భవిష్యత్తును కాపాడాలని సూచించారు. శ్రీశ్రీ రవిశంకర్, డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి కూడా డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. మూడు రోజుల పాదయాత్రలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. మొదటి రోజు సినీ నటులు నిఖిల్, పాయల్ రాజ్‌పుత్, రెండో రోజు బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, నటుడు బెల్లంకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చివరి రోజు నటులు నాగార్జున, సాయికుమార్, శివాజీ, దర్శకుడు బోయపాటి శ్రీను తదితరులు పాదయాత్రలో అడుగులు కలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. యువతను వ్యసనాల నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, కుటుంబాలు, సామాజిక సంస్థలు సమష్టిగా కృషి చేయాలని ఈ కార్యక్రమం పిలుపునిచ్చింది.

గంధమల్ల ప్రాజెక్టు ఏడాదిలో పూర్తి చేస్తాం

ఆలేరు,నవంబర్ 27 : ఆలేరు ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి హాజరై, నూతన చైర్మన్ సుధాగాని మల్లేశం గౌడ్, వైస్ చైర్మన్ ఎం.ఏ. ఏజాజ్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించేలా మార్కెట్ కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రైతులకు అవసరమైన గోదాములు, మార్కెట్ సదుపాయాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి తెలిపారు.

గురుకుల విద్యార్థుల క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం

- రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

- డిసెంబరు 11 నుంచి గ్రామగ్రామాన ఖేలో ఇండియా ఉత్సవాలు

- తెలంగాణను దేశంలోనే అగ్రగామి క్రీడా రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

హైదరాబాద్, నవంబర్ 27 : గురుకుల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా తుర్కపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఒలింపిక్ జ్యోతిని వెలిగించి జాతీయస్థాయి క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు క్రీడలను నిర్లక్ష్యం చేయకుండా చదువుకు ఇచ్చినంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశాలు కూడా ఉంటాయని తెలిపారు. డిసెంబరు 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామగ్రామాన 'ఖేలో ఇండియా' క్రీడా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తెలంగాణను దేశంలోనే ప్రముఖ క్రీడా రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, క్రీడా సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రంలోని జ్యోతిబా పూలే గురుకులాల్లో సుమారు 1.70 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని మంత్రి తెలిపారు. విద్యార్థులు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని కఠోర శ్రమతో వాటిని సాధించాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంజేపీ గురుకులాల కార్యదర్శి సైదులు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు

అమరావతి,నవంబర్ 27 :

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్పొరేషన్ల డిప్యూటీ మేయర్లు, మున్సిపాలిటీల వైస్ చైర్‌పర్సన్ల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. డిసెంబరు 5వ తేదీ ఉదయం 11 గంటలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. రాష్ట్రంలోని నాలుగు మున్సిపల్ కార్పొరేషన్లు, 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. గతంలో వాయిదా పడిన నర్సీపట్నం, మాచర్ల మున్సిపాలిటీల వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను కూడా అదే రోజు నిర్వహించనున్నారు. డిసెంబరు 5న ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాకపోతే డిసెంబరు 6న చేపట్టాలని ఎన్నికల సంఘం సూచించింది. ప్రత్యేక సమావేశాలకు సంబంధించి సభ్యులకు డిసెంబరు 1వ తేదీలోగా నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. ఎన్నికలను చేతులెత్తే పద్ధతిలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

పట్టణ ఎన్నికల్లో 63.44 శాతం పోలింగ్

అమరావతి,నవంబర్ 27 :

ఆంధ్రప్రదేశ్‌లో రెండో విడత పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 63.44 శాతం పోలింగ్ నమోదైనట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. గురువారం జరిగిన పోలింగ్‌కు సంబంధించిన వివరాలను శుక్రవారం విడుదల చేశారు. రాష్ట్రంలోని 23 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 1,009 వార్డుల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. మొత్తం 24,98,312 మంది ఓటర్లకు గాను 15,85,031 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. మార్కాపురం జిల్లా పొదిలిలో అత్యధికంగా 77.90 శాతం, ప్రకాశం జిల్లా కందుకూరులో 76.67 శాతం పోలింగ్ నమోదైంది. శ్రీకాకుళం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 54.67 శాతం ఓటింగ్ నమోదైంది. ఎన్నికల నిర్వహణకు సహకరించిన ఓటర్లు, ఎన్నికల సిబ్బంది, పోలీసు శాఖకు అనిల్ చంద్ర పునేఠా కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 30న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, ప్రక్రియ పూర్తయిన వెంటనే ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.

డీలిమిటేషన్‌పై విపక్షాల ఉమ్మడి వ్యూహం

న్యూఢిల్లీ, నవంబర్ 27 :

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించనున్న నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై ఉమ్మడి వ్యూహాన్ని ఖరారు చేసేందుకు ఇండియా కూటమి, ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలు శనివారం సమావేశం కానున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఉదయం 11.30 గంటలకు ఈ భేటీ జరగనుంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ముందు అనుసరించాల్సిన కార్యాచరణపై నేతలు చర్చించనున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ సమావేశం వివరాలను వెల్లడించారు. డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేడీ వంటి ఇండియా కూటమిలో లేని ప్రతిపక్ష పార్టీలను కూడా సమావేశానికి ఆహ్వానించినట్లు తెలిపారు. కేంద్రం తీసుకురానున్న ప్రతిపాదనలపై అన్ని పార్టీలతో చర్చించి ఉమ్మడి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌తో మహిళా రిజర్వేషన్ల అమలును ముడిపెడుతూ కేంద్రం రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకురావచ్చన్న ప్రచారం నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ప్రతిపాదనపైనా ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వెల్లడించనున్నాయి. రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య నిష్పత్తి, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 3 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సభలో ప్రభుత్వ ప్రతిపాదనలను ఎలా ఎదుర్కోవాలి, అన్ని ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయం ఎలా సాధించాలనే అంశాలపై నేతలు కార్యాచరణ రూపొందించనున్నారు.

అమెరికాలో బాంబ్ సైక్లోన్ బీభత్సం

న్యూయార్క్,నవంబర్ 27 : అమెరికాలో బాంబ్ సైక్లోన్ తీవ్ర బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు, ఈదురుగాలులు, మంచు కారణంగా న్యూయార్క్, న్యూజెర్సీ సహా పలు రాష్ట్రాల్లో జనజీవనం స్తంభించింది. తుపాను ప్రభావంతో 9 లక్షలకుపైగా ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చెట్లు విరిగిపడి ఇళ్లపై పడటంతో ఆస్తి నష్టం సంభవించింది. పెన్సిల్వేనియా, న్యూజెర్సీ రాష్ట్రాలను కలిపే కొమోడోర్ బ్యారీ వంతెన దెబ్బతినడంతో అధికారులు రాకపోకలను నిలిపివేశారు. మేరీల్యాండ్‌లో ఇళ్లపై చెట్లు కూలిన ఘటనలపై 300కు పైగా ఫిర్యాదులు అందాయి. న్యూయార్క్‌లో వరద నీటిలో చిక్కుకున్న వాహనాల నుంచి ప్రయాణికులను సహాయక సిబ్బంది రక్షించారు. తుపాను కారణంగా వందలాది విమాన సర్వీసులు రద్దు కాగా, మరికొన్ని ఆలస్యంగా నడిచాయి. థాంక్స్‌గివింగ్ వేడుకల కోసం ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు. వాతావరణ పీడనం 24 గంటల్లోనే అసాధారణంగా పడిపోవడం వల్ల ఏర్పడే తీవ్ర తుపానును 'బాంబ్ సైక్లోన్'గా పిలుస్తారు. ఈ తుపాను ప్రభావంతో అమెరికాలోని పలు ప్రాంతాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

ఇందిరమ్మ ఇళ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి

ఖమ్మం, నవంబర్ 27 :

ఖమ్మం నగరంలోని వెలుగుమట్లలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌తో కలిసి 15వ డివిజన్‌లోని భూదాన్ భూమిలో నిర్మిస్తున్న 310 ఇళ్ల కాలనీని సందర్శించారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులను మరో పది రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో పేదల సౌకర్యార్థం నిర్మిస్తున్న బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, పార్కు, డ్రైనేజీ, ఓపెన్ జిమ్ పనులను మంత్రి పరిశీలించారు. అన్ని పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా త్వరలోనే ఈ ఇళ్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వెలుగుమట్లలో గతంలో కొందరు వ్యక్తులు సంఘాల పేరుతో నిరుపేదలకు నకిలీ పట్టాలు ఇచ్చి డబ్బులు వసూలు చేశారని మంత్రి పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, భూదాన్ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని నిజమైన పేదలకు ఇళ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని హైకోర్టు ఆదేశించిందని వివరించారు. కోర్టు ఉత్తర్వులు, ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు అర్హులైన నిరుపేదల కోసం 310 ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ పర్యటనలో డీఆర్డీఏ పీడీ కె. శ్రీరామ్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచంద్ర, నగరపాలక సంస్థ డీఈ నవ్యజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి

- చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ
- ఓబీసీ జిల్లా మోర్చా మాజీ అధ్యక్షుడు చప్పిడే సత్యనారాయణ



పెంచికల్‌పేట్, నవంబర్ 27 (మన విశ్వం): అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఓబీసీ జిల్లా మోర్చా మాజీ అధ్యక్షుడు చప్పిడే సత్యనారాయణ అన్నారు. పెంచికల్‌పేట్ మండలం ఎల్లూర్ గ్రామపంచాయతీలో అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సంక్షేమే లక్ష్యంగా, గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గం శోభన్, ఒండ్రే సంతోష్, కుకిడే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం
- జూనియర్ సివిల్ జడ్జి పి. రవి



చెన్నూర్, నవంబర్ 27. (మన విశ్వం): న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ఈ రోజున కోటపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో జూనియర్ సివిల్ జడ్జి పర్వతపు పి. రవి అధ్యక్షతన, కోటపల్లి ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి వల్ల వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై పడే ప్రభావం గురించి వివరించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి సంబంధించి చీఖూా చట్టంలోని నిబంధనలు, వాటి ఉల్లంఘనకు విధించే శిక్షల గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా చిన్నారులు, బాలబాలికల రక్షణ కోసం రూపొందించిన పోక్సో చట్టం గురించి వివరించి, బాలలపై జరిగే లైంగిక వేధింపులు, దాడుల నుంచి రక్షణ పొందే హక్కులు, అటువంటి ఘటనలు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంబంధిత అధికారులకు సమాచారం అందించాల్సిన విధానం గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి పి. రవి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, చట్టాలపై అవగాహన పెంపొందించుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. కోటపల్లి ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ.విద్యార్థులు మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని, ఎవరైనా మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే బాలలపై ఎలాంటి వేధింపులు జరిగినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ ప్రముఖులు, సంస్థలకు క్రిస్మస్ పురస్కారాలు

- వ్యక్తులకు రూ.లక్ష, సంస్థలకు రూ.2 లక్షల నగదు పురస్కారం
- డిసెంబర్ 4 వరకు దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. ఎం. శశికుమార్



కామారెడ్డి, నవంబర్ 27 (మన విశ్వం): క్రిస్మస్ వేడుకలు--2026 సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన క్రైస్తవ ప్రముఖులు, సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం పురస్కారాలు అందించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. ఎం. శశికుమార్ తెలిపారు. అర్హులైన వ్యక్తులు, సంస్థలు డిసెంబర్ 4వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వ్యక్తులకు రూ.లక్ష.. సంస్థలకు రూ.2 లక్షలు సామాజిక సేవ, వైద్యం, విద్య, సాహిత్యం, లలిత కళలు, నాటక, క్రీడా రంగాల్లో కనీసం పదేళ్లుగా తెలంగాణలో విశిష్ట సేవలందించిన క్రైస్తవులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఎంపికైన వ్యక్తులకు రూ.లక్ష నగదుతో పాటు జ్ఞాపిక అందజేస్తారని తెలిపారు. వైద్య, విద్య, సామాజిక సేవా రంగాల్లో కనీసం 25 ఏళ్లుగా సేవలందిస్తున్న క్రైస్తవ సంస్థలకు రూ.2 లక్షల నగదు పురస్కారంతో పాటు జ్ఞాపిక అందిస్తారన్నారు.దరఖాస్తులకు ఇవీ నిబంధనలు దరఖాస్తుదారులు సమాజాభివృద్ధి, నిరుపేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశిష్ట సేవలందించి ఉండాలన్నారు. రాజకీయాలకు, వివాదాలకు అతీతంగా ఉండాలని పేర్కొన్నారు. ఒక్కో వ్యక్తి లేదా సంస్థను ఒక రంగానికి మాత్రమే ప్రతిపాదించాలని, గతంలో ఇదే పురస్కారం పొందినవారు అనర్హులని స్పష్టం చేశారు.

పూర్తి చేసిన దరఖాస్తులను సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని గది నంబర్ 222లో సమర్పించాలన్నారు.దరఖాస్తు నమూనాలు, మార్గదర్శకాలను వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని, మరిన్ని వివరాలకు 040-23391067 నంబరులో సంప్రదించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో అర్హుల నామినేషన్లను రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీకి పంపనున్నట్లు తెలిపారు. అర్హులైన క్రైస్తవ ప్రముఖులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాల పోచమ్మ ఆలయ వివాదం.. దీక్ష విరమణ

- సమస్య పరిష్కారానికి అంబేద్కర్ యువజన సంఘం హామీ
- శనివారం గ్రామ పెద్దల సమక్షంలో సమావేశం
- న్యాయం జరగకుంటే పోరాటం

కొనసాగిస్తాం: గైన రాజు

గాంధారి, నవంబర్ 27 (మన విశ్వం): ఉప్పల్‌వాయి గ్రామంలోని మాల పోచమ్మ ఆలయ వివాదం నేపథ్యంలో నెల రోజులుగా కుల వివక్ష కొనసాగుతోందని ఆరోపిస్తూ మాల కులస్తులు చేపట్టిన నిరాహార దీక్షను శుక్రవారం విరమించారు.దీక్ష చేస్తున్న వారిని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తహసీల్దార్, సీఐలతో చర్చించారు. శనివారం అన్ని కులాల పెద్దలు, గ్రామ పాలకవర్గం సమక్షంలో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో దీక్ష చేస్తున్న వారికి నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యద ర్శిగైన రాజు మాట్లాడుతూ గ్రామ సమావేశంలో మాల కులస్తులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

న్యాయం జరగకపోతే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించి పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కుల వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం కల్పించా లని కోరారు.

తిమ్మాపూర్‌లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రచారం



- ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా.. ప్రతి ఇంటికీ జీవిత బీమా రక్షణ

గాంధారి,నవంబర్ 27(మన విశ్వం): ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు గాంధారి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అవగాహన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పథకానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ పథకంపై గ్రామంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి, ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ప్రతి కుటుంబానికి భరోసా.. ప్రతి ఇంటికి భద్రత అనే నినాదంతో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.ం

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంగారు శంకర్, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు,కాంగ్రెస్ గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కృష్ణ యాదవ్ వర్ధంతి సందర్భంగా అల్పాహారం పంపిణీ



కుత్బుల్లాపూర్, నవంబర్ 27 (మన విశ్వం): దివంగత పరుష కృష్ణ యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు మెట్టు కానిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్‌ను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామారం లక్ష్మణ్, దాసారం లక్ష్మణ్, గోపాల్ యాదవ్, బాల మల్లేష్ యాదవ్,ఇప్ప నవీన్, ఆదర్శనగర్ గోపాల్, మేకల సమ్మయ్య, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్ ఐబీ చౌరస్తాలో మురికి నీటి సమస్యతో బాధపడుతున్న ప్రజలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు!



చెన్నూర్, నవంబర్ 27. (మన విశ్వం): చెన్నూర్ పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద, మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో ఉన్న బేకరీ నుంచి ప్రతిరోజూ మురికి నీటిని రోడ్డుపైకి వదులుతున్నప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బేకరీ నుంచి వెలువడుతున్న మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తూ, పండ్ల దుకాణం ముందు వరకు చేరుతోంది. నీరు వెళ్లేందుకు సరైన మార్గం లేక అక్కడే నిల్వ ఉండటంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఈ రహదా రిపై నడిచే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, ఇతర ప్రయాణికులు ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ప్రధాన కూడలి వద్దనే ఈ పరిస్థితి కొనసాగుతుండడం ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. నిల్వ ఉన్న మురికి నీటి వల్ల దోమలు పెరిగే అవకాశం ఉండటంతో పాటు, పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత ఏర్పడి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ప్రతిరోజూ ప్రజలు రాకపోకలు సాగించే రహదారిపై ఇలాంటి పరిస్థితులు నెలకొన్నప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బేకరీ నుంచి రోడ్డుపైకి మురికి నీరు విడుదల కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, నిల్వ ఉన్న నీటిని తొలగించి రహదారిని పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వ్యాధుల బారిన పడకుండా మున్సిపల్ అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అకాల వర్షం.. అన్నదాతకు కన్నీళ్లు!

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యం
- సకాలంలో కొనుగోలు చేయకపోవడంపై రైతుల ఆగ్రహం
- సన్న ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంపై ఆరోపణలు
- తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



హత్నూర, నవంబర్ 27 (మన విశ్వం): ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం అన్నదాతలకు కన్నీళ్లు మిగిల్చింది. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లోని పలు గ్రామాల్లో కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన వరి ధాన్యం తడిసిపోయింది. శుక్రవారం కొన్యాల, మాధుర గ్రామాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పర్యటించి తడిసిన ధాన్యాన్ని పరిశీ లించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే సాగునీరు, వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు అకాల వర్షం మరిన్ని కష్టాలను తెచ్చిపెట్టిందని ఆమె ఆ వేదన వ్యక్తం చేశారు.కొనుగోళ్లలో జాప్యంతో నష్టం!సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపో వడంతోనే ఈ దుస్థితి నెలకొందని రైతులు ఆరోపించారు. తేమ శాతం అధికంగా ఉందనే కారణంతో కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నారని వాపోయారు. వర్షపు నీటిలో తడిసిన ధాన్యాన్ని తట్ట లు, గంపలతో ఎత్తి తిరిగి ఆరబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల దోపిడీపై రైతుల ఆగ్రహం

సన్న రకం ధాన్యం కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు, దళారులు కుమ్మక్కై ఇష్టారాజ్యంగా ధరలు నిర్ణయిస్తున్నారని మండిపడ్డారు. క్వింటాల్‌కు రూ.3,300 రావాల్సి ఉండగా దళారులు రూ.2,800 మాత్రమే చెల్లిస్తున్నారని వాపోయారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి ఆదుకోవాలని కోరుతున్నారు.ప్రచురణకు ముందు క్వింటాల్‌కు రూ.3,300 ధర, గ్రామాల పేర్లను అధికారికంగా నిర్ధారించుకోవాలి. ధర వివరాలను రైతుల ఆరోపణగానే పేర్కొన్నాను.

కామారెడ్డికి తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్

- జిల్లా ఎస్పీ కార్యాలయంలో గౌరవ వందనం



కామారెడ్డి, నవంబర్ 27(మన విశ్వం): తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) సి.వి. ఆనంద్ శుక్రవారం కామారెడ్డి జిల్లాకు వచ్చారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయనకు పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఎస్పీ కార్యాలయంలో గౌరవ వందనం కామారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న డీజీపీ సి.వి. ఆనంద్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర పోలీస్ శాఖకు అధిపతిగా ఉన్న డీజీపీ జిల్లా పర్యటనకు రావడం పోలీసు శాఖ వర్గాల్లో ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు.పర్యావరణ పరిరక్షణకు మొక్కల నాటకం అనంతరం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత నిస్తూ డీజీపీ సి.వి. ఆనంద్ మొక్క నాటారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కూడా మొక్కను నాటి కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులిద్దరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటారు.డీజీపీ పర్యటనకు సంబంధించిన ఇతర కార్యక్రమాల వివరాలు జిల్లా పోలీస్ శాఖ నుంచి వెల్లడికావాల్సి ఉంది.

నల్లబెల్లిలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణ..

- కాంగ్రెస్‌కు చెందిన పలువురు కీలక నేతలకు కాషాయ కండువా!



నల్లబెల్లి, నవంబర్ 27(మన విశ్వం): మండలంలో బీజేపీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఇతర పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకోవడంతో మండల రాజకీయాల్లో చర్చ మొదలైంది.నల్లబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోల లింగయ్యతో పాటు నాయకులు గాజుగోని రమేష్, గోగుల గోపాల్, గొట్టిముక్కుల కార్తీక్ చారి తదితరులు బీజేపీలో చేరారు. బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకొని కాషాయ పార్టీలోకి అడుగుపెట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, దేశ ప్రయోజనాల కోసం చేపడుతున్న నిర్ణయాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. నల్లబెల్లి మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామని స్పష్టం చేశారు.మండలంలో బీజేపీకి పెరుగుతున్న మద్దతు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోందని, రానున్న రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తడక అశోక్ గౌడ్, పెరుమాండ్ల కోటి, నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ్లె రమేష్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి సుదగాని ప్రమోద్, మండల కోశాధికారి మురికి మనోహర్, మండల మన్ కీ బాత్ కన్వీనర్ ధర్మారం క్రాంతి కుమార్, మండల కార్యదర్శి ఓదెల అశోక్, యువ మోర్చా అధ్యక్షుడు తిమ్మాపురం శివ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె పర్వతాలు, ఓబీసీ మోర్చా జిల్లా నాయకుడు కక్కర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ



ఎల్లారెడ్డి, నవంబర్ 27 (మన విశ్వం): ఎల్లారెడ్డి పరిధిలోని మౌలాన్‌ఖేడ్ గ్రామంలో మూడో వార్డుకు చెందిన పుట్ల రుచితకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సర్పంచ్ పుట్ల చంద్రశేఖర్, ఎంపీఓ రహీం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు కృషితో రెండో విడతలో గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటలక్ష్మి,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మరాఠీ రమేష్, ఆరో వార్డు సభ్యుడు కుసులకంటి సాయిలు, మేస్త్రి హనుమాన్లు, బాలరాజ్,రాజు,విజయ్ కుమార్, పోచయ్య, ఎల్లయ్య, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అభినందనీయం

- పాపా భాను స్వచ్ఛంద సేవా సంస్థ లోగో ఆవిష్కరణ
- 50 మంది విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ
- మండల విద్యాశాఖాధికారి వెంకటనర్సింలు



హత్నూర, నవంబర్ 27 (మన విశ్వం): సంపద ఉన్నవారందరికీ దాతృత్వ గుణం ఉండదని, సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని హత్నూర మండల విద్యాశాఖాధికారి వెంకటనర్సింలు అన్నారు.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పాపా భాను స్వచ్ఛంద సేవా సంస్థ లోగోను ఆయన ఆవిష్కరించారు. సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకొచ్చిన సంస్థ వ్యవస్థాపకుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లోకనాథంను అభినందించారు. అనంతరం సంస్థ తొలి సేవా కార్యక్రమంలో భాగంగా 50 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీల సాయిలు, ప్రధానోపాధ్యాయుడు లోకనాథం, ఉపాధ్యాయులు నరేష్, భానుమతి, మనీషా, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ప్రజాప్రతినిధుల మృతికి సుభాష్‌రెడ్డి సంతాపం

- బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



ఎల్లారెడ్డి, నవంబర్ 27 (మన విశ్వం): రేపల్లెవాడ ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కంచం రాములు (దేవునిపల్లి), జంగమాయిపల్లి ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పాశం రాంరెడ్డి (అల్మాజీపూర్) మృతి పట్ల కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, ఎల్లారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో బిక్కనూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, పరంధాములు, జైపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, చిరంజీవులు, సాయిరెడ్డి, బాలకిషన్, నిజాం, ధనాపత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అమెరికాతో వాణిజ్య ఒప్పందం రైతాంగానికి గొడ్డలిపెటు

- ఉపాధి కూలీలకు రోజుకు రూ.700 వేతనం చెల్లించాలి
- సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి డిమాండ్



నల్లబెల్లి, నవంబర్ 27(మన విశ్వం): అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పేరుతో దేశ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టే చర్యలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు జీవనాధారంగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించి, ఏడాదికి 200 రోజుల పని కల్పించడంతో పాటు కూలీలకు రోజుకు రూ.700 వేతనం చెల్లించాలని కోరారు.ఈ డిమాండ్లతో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణను కలిసి వినతిపత్రం సమర్పించారు.అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ.భారత్‌తో రానున్న ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్ల విలువైన వాణిజ్యం జరగనుందని అమెరికా వ్యవసాయ మంత్రి చేసిన ప్రకటన వెనుక భారత వ్యవసాయ రంగానికి పొంచి ఉన్న ముప్పును గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.అమెరికా వ్యవసాయ రంగానికి, భారత వ్యవసాయ రంగానికి మధ్య వ్యత్యాసాన్ని విస్మరించి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలకు సిద్ధపడటం సరైన విధానం కాదన్నారు. అమెరికాలో వందలాది, వేలాది ఎకరాల్లో వ్యవసాయం సాగుతుంటే.భారతదేశంలో దాదాపు 85 శాతం మంది రైతులకు ఒక హెక్టారు కంటే తక్కువ భూమి మాత్రమే ఉందని వివరించారు. ఇలాంటి చిన్న, సన్నకారు రైతులు అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా రైతులతో పోటీ పడటం ఆచరణలో సాధ్యం కాదన్నారు.దేశీయ మార్కెట్లలోనే రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటిది అంతర్జాతీయ పోటీ పేరుతో రైతులను మరింత సంక్షోభంలోకి నెట్టడం దారుణమని విమర్శించారు. వాణిజ్య ఒప్పందం అమలులోకి వస్తే విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు భారత మార్కెట్లను ముంచెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గతంలో కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ మార్కెట్లను అప్పగించే ప్రయత్నాలను దేశ రైతాంగం ఐక్యంగా ప్రతిఘటించి, ఢిల్లీలో సుదీర్ఘ పోరాటం ద్వారా నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకునేలా చేసిందని గుర్తుచేశారు. ఇప్పుడు మరో రూపంలో అదే ప్రమాదం ఎదురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని కాపాడటంతో పాటు ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతులను రక్షించేందుకు సమగ్ర విపత్తు నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కుమారస్వామి కోరారు. ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పుల కారణంగా కరువులు, వరదలు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో పంటలు, పశుసంపద, ఇళ్లు, ఉపాధి కోల్పోయిన బాధితులకు తక్షణ పరిహారం అందించే విధానం ఉండాలన్నారు.స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు అన్ని పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించాలని, రైతుల రుణాలను సంపూర్ణంగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు ఆత్మహత్యలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం అందించాలని కోరారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రద్దు చేసి ప్రభుత్వ రంగంలో పశుసంపద బీమా సంస్థను ఏర్పాటు చేయాలన్నారు.విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు-2015, జాతీయ ఆహార భద్రత చట్ట సవరణ బిల్లులను ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని స్పష్టం చేశారు. వినియోగదారులపై భారంగా మారుతున్న బలవంతపు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత వైభవాన్ని పునరుద్ధరించి ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని, కూలీలకు రూ.700 రోజువారీ వేతనం అమలు చేయాలని కోరారు. 60 ఏళ్లు నిండిన రైతులు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలని, గ్రామీణ ప్రజలందరికీ సామాజిక భద్రత, ఉచిత ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు పరికి కోర్నేలు, కడియాల మనోహర్, రైతు సంఘం మండల కార్యదర్శి మామిళ్ల పెద్ద ఐలయ్య, సీపీఎం మండల నాయకులు బొడిగ సమ్మయ్య, రైతు నాయకులు మామిండ్ల మోహన్ రెడ్డి, యనమల నరసయ్య, దిండు బాబు, బొద్దుల దశరథం, పల్లె రవి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు, బెట్టింగ్ కదలికలపై కామారెడ్డి పోలీస్ నజర్



కామారెడ్డి, నవంబర్ 27(మన విశ్వం): కామారెడ్డి ఎస్పీ కార్యాలయంలో నేరాలు, డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై రివ్యూ.. ఆపరేషన్ కవచ్ నిర్వహణపై ఎస్పీ రాజేష్ చంద్రను అభినందించిన డీజీపీ సివి ఆనంద్..కామారెడ్డి జిల్లా పోలీసుల పనితీరుపై రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు ప్రశంసలు కురిపించారు. జిల్లా పోలీసుల పనితీరు బాగుందని అభినందిస్తూనే.. నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కామారెడ్డి జిల్లాలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. డ్రగ్స్ నిర్మూలన, ఆన్‌లైన్ బెట్టింగ్ కట్టడి, పోలీస్ స్టేషన్ల ఏర్పాటు, సిబ్బంది కొరతతో పాటు శాంతి భద్రతల పరిరక్షణపై పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గతంలో నక్సలైట్ ప్రభావంతో అల్లకల్లోలంగా ఉన్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా.. ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో ఉందని పేర్కొన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలన పోలీస్ శాఖ ప్రధాన ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోందని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరత,విధుల సర్దుబాటుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. బాన్సువాడ రూరల్, కామారెడ్డి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు.కొత్త జిల్లాల్లో మహిళా పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వ్యసనాలకు బానిసలవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వాలని.. రెండోసారి పట్టుబడితే వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖలో అవినీతికి పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.భూ వివాదాల విషయంలో ఇరువర్గాలను ఒకేసారి విచారించి పరిష్కారం చూపాలని సూచించారు.

ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలి



- ఎల్‌నినో నేపథ్యంలో నీటి ఎద్దడిపై అప్రమత్తత అవసరం
- రైతులకు వ్యవసాయ సహాయ సంచాలకురాలు సుధామాధురి సూచన

ఎల్లారెడ్డి, నవంబర్ 27 (మన విశ్వం): ఎల్‌నినో నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలని ఎల్లారెడ్డి వ్యవసాయ సహాయ సంచాలకురాలు (ఏడీఏ) సుధామాధురి సూచించారు. రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగయ్యే పెసర, మినుము, పొద్దుతిరుగుడు, ఉలవలు,కుసుమ వంటి పంటలను ఎంచుకోవాలని తెలిపారు.
ఎకరం వరి సాగుకు అవసర మయ్యే నీటితో నాలుగు ఎకరాల్లో ఆరుతడి పంటలను సాగు చేసుకోవచ్చని వివరించారు. రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంచుకుని, తక్కువ నీటి వినియోగంతో మెరుగైన దిగుబడులు సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.

ఘోరం.. ఇనుపకడ్డీలు

మీదపడి డిగ్రీ విద్యార్థిని మృతి



అమరావతి : ఏపీలోని అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఘోరం జరిగింది. తండ్రి తో కళాశాలకు బయలు దేరిన డిగ్రీ విద్యార్థిని పై ఇనుపకడ్డీలు మీదపడి మృతి చెందింది.విశాఖ నుంచి విజయవాడ వైపు ఇనుప కడ్డీలతో వెళ్తున్న లారీ రేగుపల్లి వద్ద బోల్తా పడింది. అదే సమయంలో ద్విచక్రవాహనంపై తండ్రితో కలసి వెళ్తున్న మన్యంపాలెం నాగసాయి లక్ష్మి అనే విద్యార్థిపై పడింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. తండ్రికి స్వల్పగాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న హోంమంత్రి వంగలపూడి అనిత ఘటనా స్థలాన్ని సందర్శించారు.

చుట్టుపక్కల వాళ్లు ఎగతాళి చేశారు.. బరువులెత్తే ఆటలతో ఏం సాధిస్తావని చిన్నచూపు చూశారు!



కఠోర శ్రమ, పట్టుదల ఉంటే మన కలలను సాకారం చేసుకోవచ్చని నిరూపించాడు 26 ఏండ్ల యువకుడు. తనలోని క్రీడాసక్తికి రూపమిచ్చి జాతీయ స్థాయి పవర్‌లిఫ్టర్‌గా పతకం సాధించి తన పవరేంటో చూపించాడు. గెలుపు ప్రయాణంలో ఎన్ని ఒడుదొడుకులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ముందుకు సాగుతూ విజయాన్ని ముద్దాడిన ఇంద్రపాటి శ్యామ్‌సుందర్ విజయగాథ ఇది. వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ (డబ్ల్యూపీసీ) నేషనల్ డెడ్‌లిఫ్ట్ చాంపియన్‌షిప్‌లో ఈ తెలంగాణ పవర్‌లిఫ్టర్ రెండు పతకాలు సాధించి ఔరా అనిపించాడు. ఈ సందర్భంగా తన ప్రయాణాన్ని బతుకుమ్మతో పంచున్నాడు. ఆ విశేషాలు తన మాటల్లోనే...మాది రంగారెడ్డి జిల్లాలోని గగన్‌పహాడ్. నాన్న ప్రైవేట్ ఉద్యోగి. అమ్మ గృహిణి. అమ్మానాన్నలకు చదువంటే ఇష్టం. దాంతో నన్ను రెండో క్లాస్‌లోనే ఓ ప్రైవేట్ స్కూల్లో వేసి హాస్టల్లో ఉంచి చదివించారు. నాకేమో చదువుతోపాటు ఆటలంటే ఇష్టం. కానీ, అక్కడ క్రీడలకంటే చదువుకే ప్రాధాన్యం ఉండేది. దాంతో నా క్రీడాసక్తి తగ్గిపోయింది. ఎన్‌సీసీలో చేరాలనుకున్న నా కోరికనూ వదులుకున్నాను. చదువులో ముందుండేవాణ్ని. చిన్నప్పుడు కాస్త బక్క పల్చగా ఉండేది. శరీర దారుఢ్యం కోసం తొమ్మిదో తరగతి నుంచి సెలవులు వచ్చినప్పుడల్లా మా పెద్దమ్మ కొడుకుతో కలిసి జిమ్‌కు వెళ్తుండేవాణ్ని. అక్కడ రకరకాల పరికరాలుండేవి. అవి బరువుగా ఉన్నా వాటిని ఎత్తాలని ప్రయత్నించేవాణ్ని. అలా జిమ్‌లోకి ఎంట్రీ ఇచ్చాను.అలా మారిందినేను జిమ్‌కు ఎళ్లడం చూసిన నాన్న నా ఆసక్తిని గమనించాడు. ఓ రోజు వెయిట్ లిఫ్టింగ్ కాంపిటీషన్ గురించి చెప్పి ప్రిపేర్ అవ్వమని కోచ్ దగ్గరకి పంపాడు. అప్పుడు నేను డిగ్రీ ఫస్ట్ ఇయర్‌లో ఉన్నాను. ఇక ఆయన ప్రోత్సాహంతో కాలేజీ అయిపోగానే సాయంత్రం పూట ఎల్‌బీ స్టేడియంలో శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టాను. ఆ ఏడాది వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రాక్టిస్ చేస్తూనే మరోవైపు యూనివర్సిటీ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొన్నాను. అవార్డులూ గెలుచుకున్నాను. ఇక ఇందులోనే జాతీయ స్థాయిలోనూ పతకాలు సాధించాలనుకున్న సందర్భంలో ఉన్నట్టుండి ఇతర కారణాల వల్ల కోచ్ రావడం మానేశాడు. దాంతో నాతోపాటు పన్నెండు మందిమి ఆ ఆటను వదులుకున్నాం. ఆ సమయంలోనే కరోనా వల్ల లాక్‌డౌన్ పడటంతో కొన్నిరోజులు విరామమిచ్చి ఆ తర్వాత పవర్ లిఫ్టింగ్ వైపు లక్ష్యాన్ని మార్చుకున్నాను. శంషాబాద్‌లో పవర్‌లిఫ్టింగ్ కోచ్ రాఘవేంద్రన్నను సంప్రదించి శిక్షణ ఇవ్వమని కోరాను. ఆయన అప్పటికే అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాడు. రెండూ బరువులు ఎత్తడమే అయినా ట్రిక్స్ వేరు కదా. అందుకే మొదటి నుంచి శిక్షణ ప్రారంభించాను. రోజూ నాలుగు గంటలు కసరత్తులు చేసేవాణ్ని.అండగా కుటుంబం..
జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ కనబరిచాను. 2024లో మొదటిసారి జాతీయ స్థాయి అవకాశం వచ్చింది. గోవాలో జరిగిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ (డబ్ల్యూపీసీ) నేషనల్ డెడ్ లిఫ్ట్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని టాప్ 7లో నిలిచాను. కానీ, మెడల్ మాత్రం దక్కలేదు. చాలా నిరాశతో వెనుదిరిగాను. చుట్టుపక్కల వాళ్లు ఎగతాళి చేశారు. బరువులెత్తే ఆటలు ఆడి ఏం సాధిస్తావని చిన్నచూపు చూశారు. అయినా అమ్మానాన్న తోడుగా నిలిచారు. మరోసారి ప్రయత్నించమని భుజం తట్టారు. వాస్తవానికి అందులో నేను ఎంపిక కాకపోవడానికి ప్రధానం కారణం డైట్ మెయింటెన్ చేయకపోవడమే. ఆర్థిక పరిస్థితుల కారణంగా కావాల్సిన డైట్‌ను తీసుకోలేకపోవడంతో పతకం సాధించలేకపోయాను. ఆ విషయం నాతోపాటు నా కుటుంబ సభ్యులకూ తెలుసు. నా లోపాలను గుర్తించి వాటిని అధిగమిస్తున్న సమయంలో జిమ్‌లో నా క్లయింట్ గోపాలన్న ప్రాక్టీస్ సమయంలో స్పాన్సర్‌షిప్ అందించాడు. దాంతో పాటు ఇంట్లోవాళ్లు కూడా అప్పులు చేసి మరీ అండగా నిలిచారు. ఆర్థిక ఇబ్బందులను తట్టుకొని కఠినమైన శిక్షణలో నడుము, భుజానికి గాయాలయ్యాయి. మూడు నెలలపాటు విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత అమ్మ బ్రెయిన్ స్ట్రోక్‌తో మంచాన పడింది. అయినా కూడా జాతీయ స్థాయి పోటీల కోసం తిరిగి శిక్షణ కొనసాగించాను.అందరి విజయమిది
ఈ ఏడాది సెప్టెంబర్‌లో వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ (డబ్ల్యూపీసీ) నేషనల్ డెడ్ లిఫ్ట్ చాంపియన్‌షిప్ నోయిడాలో నిర్వహించారు. ఇందులో పురుషుల 67.5 కిలోల ఓపెన్ కేటగిరీలో 202.5 కిలోల బరువులెత్తి రజితం సాధించాను. అంతేకాకుండా డబ్ల్యూపీఎస్‌వో నేషనల్ చాంపియన్‌షిప్‌లో పోటీపడి ఎక్స్‌ట్రీమ్ కర్వ్స్ కేటగిరీలో అంతే బరువును ఎత్తి స్వర్ణాన్ని కైవసం చేసుకున్నాను. ఈ విజయం నా ఒక్కడిది మాత్రమే కాదు. ఇది నా కుటుంబంతో పాటు నాకు దన్నుగా నిలిచిన వారందరిదీ. క్రికెట్ లాంటి క్రీడలకు ఇచ్చే ప్రోత్సాహం, ఆర్థిక సహాయం మాలాంటి అథ్లెట్లకు ఇస్తే మరిన్ని పతకాలు సాధిస్తాం. పవర్ లిఫ్టింగ్‌లో జాతీయ స్థాయిలో మెరిసిన నేను భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా.తోడుగా నిలిచారు. మరోసారి ప్రయత్నించమని భుజం తట్టారు. వాస్తవానికి అందులో నేను ఎంపిక కాకపోవడానికి ప్రధానం కారణం డైట్ మెయింటెన్ చేయకపోవడమే.నుంచి శిక్షణ ప్రారంభించాను. రోజూ నాలుగు గంటలు కసరత్తులు చేసేవాణ్ని.అండగా కుటుంబం.
ఆర్థిక పరిస్థితుల కారణంగా కావాల్సిన డైట్‌ను తీసుకోలేకపోవడంతో పతకం సాధించలేకపోయాను. నాకు చిన్నప్పటి నుంచి క్రీడలతో పాటు పోలీస్ కావాలనే కోరికుండేది. ప్రస్తుతం అదే లక్ష్యంతో సాధన చేస్తున్నా.

అడుగుల మధ్య బరువు

సమన్వయం.. ఆరోగ్యానికి ప్రధానం



అడుగు ముందుకు వేయడం అన్నది పనితనంలోనే నేర్చుకుంటాం. కానీ, ఆ అడుగులో ఒంటి బరువును ఎలా మోయాలి? పాదం నేలను ఎలా తాకాలి? శ్వాసకు, కదలికలకు మధ్య ఎలాంటి సమన్వయం ఉండాలి?... లాంటి చిన్న చిన్న అంశాలే ఒక సాధారణ నడకను ఆరోగ్య సాధనంగా మారుస్తాయి. ఈ విషయాన్నే చెబుతుంది థాయ్ చీ వాకింగ్. ఇందులో అడుగుల మధ్య బరువును సమన్వయం చేసుకోవడం ప్రధానం. దీనివల్ల బరువు, కీళ్ల నొప్పులు తగ్గడంతో పాటు ఒత్తిడి అదుపు చేయడంలాంటి ఎన్నో మానసికపరమైన లాభాలూ ఉన్నాయట. అందుకే ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఈ రకమైన నడక మీద ఆసక్తి పెరుగుతున్నది. థాయ్ చీ మూలాలు చైనా సంప్రదాయ యుద్ధ కళల్లో ఉన్నాయి. నెమ్మదైన శరీర కదలికలు, నియంత్రిత శ్వాస, ఏకాగ్రతతో కూడిన ఈ సాధన తర్వాతి కాలంలో క్రమంగా ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే వ్యాయామంగా ప్రాచుర్యం పొందింది. సాధారణ నడకలో అడుగుల వేగం దూరం ప్రధానం కాగా థాయ్ చీలో ప్రతి అడుగు వెనక ఉన్న కదలికల నియంత్రణ కీలకం.ఎలా చేస్తారు?!ఈ వాకింగ్‌లో శరీరాన్ని నిటారుగా ఉంచి, భుజాలు వదులుగా ఉంచాలి. మోకాళ్లను స్వల్పంగా వంచి ఒక కాలుపై శరీర బరువును నిలిపి, మరో పాదాన్ని నెమ్మదిగా ముందుకు తీసుకెళ్లాలి. ముందుగా మడమ నేలను తాకాలి. ఆ తర్వాత పాదం మొత్తం నేలపై ఆనాలి. శరీర బరువును ఒక్కసారిగా కాకుండా క్రమంగా ముందుకు మార్చాలి. ఇదే ప్రక్రియను మరో కాలుతో కొనసాగించాలి. ఈ సమయంలో చేతుల కదలికలు సహజంగా ఉండాలి. శ్వాసను బలవంతంగా నియంత్రించకుండా సహజంగా సాగనివ్వాలి. పాదం నేలను తాకే తీరు నుంచి శరీరం బరువు మారే విధానం వరకు ప్రతి అంశాన్నీ గమనించడమే ఈ సాధనలో ప్రత్యేకత. అలా సాగుతూ చేతులు కాళ్లని వివిధ భంగిమల్లో ఉంచుతారిందులో.
సమతుల్యతే ప్రధానం మనిషి నడకలో సమతుల్యత ఎంతో కీలకం. ముఖ్యంగా వయసు పెరిగే కొద్దీ కండరాల బలం, కదలికలపై నియంత్రణ తగ్గే అవకాశం ఉంటుంది. థాయ్‌చీ వాకింగ్‌లో ఒక్కో కాలుపై బరువును నిలిపి, నెమ్మదిగా మరో కాలుకు మార్చడం వల్ల కాళ్లు, చీల మండలం, పాదాల కండరాలు చురుగ్గా పనిచేస్తాయి. శరీర స్థిరత్వం, కదలికల సమన్వయాన్ని మెరుగు పరచుకోవడానికి ఇది తోడ్పడుతుంది. వృద్ధుల్లో థాయ్‌చీ సాధన సమతుల్యాన్ని పెంచి, పడిపోయే ప్రమాదాన్ని తగ్గించడంలో సాయపడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.ఈ తరహా వాకింగ్‌లో శరీరాన్ని కదుపుతున్నప్పుడు శ్వాసను కూడా నియంత్రించాల్సి ఉంటుంది. దానివల్ల మనసు ప్రస్తుతంలో, ముఖ్యంగా ఈ క్షణంలో ఉంటుంది. దీంతో అది ధ్యానంలా పనిచేసి ఒత్తిడి తగ్గుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇలా నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ కదులుతూ ఉండటం వల్ల ఎండార్ఫిన్లు ఉత్పత్తి అయ్యి మనసు హాయిగా ఉంటుంది. అంతేకాదు, ఈ నడక బరువు తగ్గేందుకు అద్భుతంగా పనిచేస్తుందట. కష్టతరమైన వ్యాయామం కాకపోయినా ఇందులోని కదలికలు అధిక క్యాలరీలను బర్న్ చేసి,ఈ వాకింగ్‌లో శరీరాన్ని నిటారుగా ఉంచి, భుజాలు వదులుగా ఉంచాలి. మోకాళ్లను స్వల్పంగా వంచి ఒక కాలుపై శరీర బరువును నిలిపి, మరో పాదాన్ని నెమ్మదిగా ముందుకు తీసుకెళ్లాలి. ముందుగా మడమ నేలను తాకాలి. ఆ తర్వాత పాదం మొత్తం నేలపై ఆనాలి. శరీర బరువును ఒక్కసారిగా కాకుండా క్రమంగా ముందుకు మార్చాలి. ఇదే ప్రక్రియను మరో కాలుతో కొనసాగించాలి. ఈ సమయంలో చేతుల కదలికలు సహజంగా ఉండాలి. శ్వాసను బలవంతంగా నియంత్రించకుండా సహజంగా సాగనివ్వాలి. పాదం నేలను తాకే తీరు నుంచి శరీరం బరువు మారే విధానం వరకు ప్రతి అంశాన్నీ జీవక్రియా వేగాన్ని పెంచి కొవ్వు కరిగేందుకు తోడ్పడతాయట. ఉండటం వల్లే ఇది ఈ మధ్య కాలంలో తెగ ఫేమస్ అవుతున్నదన్నమాట!

ఇంటి పన్ను చెల్లిస్తేనే ఇందిరమ్మ కుటుంబ బీమా

హైదరాబాద్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంలో నమోదు చేసుకోవడానికి పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల ప్రజలు వెనుకాడుతున్నారు. కొన్ని గ్రామ పంచాయతీల ప్రజలు ఇందిరమ్మ బీమా పథకంలో నమోదు చేసుకోవడానికి ధ్రువ పత్రాలతో గ్రామ పంచాయతీలకు వెళ్లినప్పటికీ ఇంటి పన్ను చెల్లించిన వారి వివరాలను మాత్రమే కార్యదర్శులు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారని చెబుతున్నారు. పన్ను చెల్లించని వారి వివరాలను నమోదు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పలువురు ప్రజాప్రతినిధులు బహిరంగంగా ప్రశ్నించినప్పటికీ, అధికారులు మాత్రం ఇంటి పన్ను చెల్లిస్తేనే ఆన్‌లైన్‌లో ఇందిరమ్మ బీమా పథకానికి దరఖాస్తు చేస్తున్నారని వాపోతున్నారు. రెండింటికీ ఏ సంబంధం లేదుఇప్పటివరకు ఒక గ్రామ పంచాయతీ అధికారులు రూ.లక్ష వరకు ఇంటి పన్ను వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఎమ్మెల్యేకు కూడా తెలియజేశామని పలువురు కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఈ విషయంపై పాలకుర్తి ఎంపీడీఓ రమేశ్?ను



'ఈనాడు – ఈటీవీ భారత్?' వివరణ కోరగా ఇందిరమ్మ బీమా పథకం కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి, ఇంటి పన్నుకు ఎలాంటి సంబంధం లేదని ఆయన అన్నారు. ఈ విషయం వారి దృష్టికి వచ్చిందని, అందుకే తాను గ్రామ పంచాయతీకి వెళ్లి వారితో మాట్లాడానని ఆయన చెప్పారు.రూ.5 లక్షల ఇన్సూరెన్స్ఇందిరమ్మ జీవిత బీమా పథకం కింద నమోదైన లబ్ధిదారుడు మరణించినప్పుడు వారి నామినీకి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ సాయం అందుతుందని ప్రభుత్వం తన మార్గదర్శకాల్లో పొర్కొంది. బీమా కోసం ప్రతిపాదిత వ్యక్తి స్వయంగా శిబిరానికి హాజరై నామినీకి సంబంధించిన వివరాలను ఇచ్చినప్పుడు మాత్రమే ఎంటర్ చేయాలని ప్రభుత్వం పేర్కొంది. అనారోగ్యం లేదా దివ్యాంగులు హాజరు కాలేని పరిస్థితుల్లో క్యాంప్ ఇన్‌ఛార్జి వారి ఇంటి వద్దకు వెళ్లి వివరాలు నమోదు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించింది.ఫ్యామిలీలో ఒక్కరికి మాత్రమేఇందిరమ్మ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యక్తికి మాత్రమే ఇన్సూరెన్స్ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో తెలిపింది. ఇంటి యజమాని లేదా సంపాదించే వ్యక్తి మాత్రమే బీమా పరిధిలోకి వస్తారు. ఈ పథకంలో పేరు నమోదు సమయంలో వారి వయసు 18 ఏళ్ల నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలి. వయసు ధ్రువీకరణకు ఆధార్?కార్డును ప్రామాణికంగా తీసుకుంటారు. ఆధార్? వివరాల్లో పుట్టిన సంవత్సరం మాత్రమే పేర్కొన్నట్లయితే జులై ఒకటో తేదీని పుట్టిన తేదీగా పరిగణించాలని ప్రభుత్వం సూచించింది. ఆధార్‌లో పుట్టిన తేదీ తప్పుగా ముద్రితమై ఉన్నట్లయితే, దానిని సరిచేయించుకున్న తర్వాత మాత్రమే పథకంలో పేరు చేర్చుకోవాలని ప్రభుత్వం సూచించింది.

ప్రభుత్వ కార్యాలయం కోసం పల్లె ప్రకృతి వనాన్ని ధ్వంసం చేయొద్దు



హైదరాబాద్:ప్రభుత్వ కార్యాలయ నిర్మాణం కోసం పల్లె ప్రకృతి వనాన్ని ధ్వంసం చేయవద్దని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో పచ్చని చెట్లను తొలగించడం దారుణమని అన్నారు. పర్యావరణానికి నష్టం కలిగించకుండా వనపర్తి జిల్లా శ్రీరంగాపురంలో నూతన ఎమ్మార్వో కార్యాలయ నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ఆయన సూచించారుగత ప్రభుత్వ హయాంలో శ్రీరంగాపురం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి, ఎంతో పట్టుదలతో వాటిని పెంచి పల్లె ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేశారని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం నూతన ఎమ్మార్వో కార్యాలయం నిర్మాణం కోసం ఆ వనాన్ని నాశనం చేయాలనే ఆలోచన చేయడం సరికాదన్నారు. ప్రత్యామ్నాయ స్థలాలు, అవకాశాలు ఉన్నప్పటికీ ప్రకృతి వనాన్ని ధ్వంసం చేయాలని భావించడం దారుణమని విమర్శించారు.చెట్లను నరికివేయడం కాకుండా, మరిన్ని చెట్లను పెంచి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిస్తే, ప్రస్తుత ప్రభుత్వం వాటిని నాశనం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయ నిర్మాణం చేపట్టే క్రమంలో పల్లె ప్రకృతి వనానికి ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.%ఎ0%ఎ8%వ0%ఎ0%82/

మురుగునీరు శుద్ధిచేసి.. మళ్లీ మురుగులోకే!



హైదరాబాద్ నిటీ, నవంబరు 27 : నాగోల్‌లోని సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)లో రోజుకు 110 నుంచి 120 మిలియన్ లీటర్ల మురుగునీటిని సాధారణ రంగులోకి వచ్చేలా శుద్ధి చేస్తున్నారు. వివిధ దశల్లో మురుగును, వ్యర్థాలను వేరుచేసి శుద్ధి చేసిన ఆ నీటిని మళ్లీ మూసీ మురుగులోకే వదిలేస్తుండడంతో వ్యయం, శ్రమ నిష్ప్రయోజనంగా మారుతున్నాయి. శుద్ధి చేసిన నీటిలో కేవలం ఒక శాతం మాత్రమే వినియోగిస్తున్నారు. అంబర్‌పే ట, అత్తాపూర్, ఉప్పల్ నల్లచెరువు, కోకాపేట, దుర్గంచెరువు, హుస్సేన్‌సాగర్ తీరాన గల ఎస్టీపీల వద్ద కూడా అదే నిర్మించారు. ఇక్కడకు ఎల్‌బీనగర్, వనస్థలిపురం, నాగోల్ పరిసర ప్రాంతాల నుంచి ప్రతీ రోజు 110–120 మిలియన్ లీటర్ల మురుగు వస్తుంది. ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో తొలుత వ్యర్థాలను వేరు చేసి, ఆ తర్వాత సీక్వెన్సీ బ్యాచ్ రియాక్టర్‌కు తరలిస్తున్నారు. అందులో ఆక్సిజన్ ద్వారా మురుగు నీటిలోని సూక్ష్మ జీవుల సేంద్రీయ పదార్థాన్ని (బీఓడీ), ఇతర మలినాలను విచ్ఛిన్నం చేస్తారు.శుద్ధి చేసి.. మూసీలోకి వదిలేస్తూ..గ్రేటర్ పరిధిలో ప్రస్తుతం ప్రతీరోజు 1950 మిలియన్ లీటర్ల మురుగునీరు ఉత్పత్తి అవుతోంది. ఇందులో దాదాపు 1,727 మిలియన్ లీటర్ల మురుగునీటిని 43 ఎస్టీపీల ద్వారా శుద్ధి చేస్తున్నారు. మురుగునీటిలో 90శాతం వరకు శుద్ధి చేస్తున్నారు. తాగునీటిని శుద్ధి చేసేందుకు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో ఏయే పద్ధతులను అవలంబిస్తారో.. అవే పద్ధతులను మురుగునీటి ఎస్టీపీలలోనూ వినియోగిస్తారు. దాంతో ఎస్టీపీల నుంచి శుద్ధి చేసిన నీరు వాసన కూడా రాకుండా స్వచ్ఛంగా ఉంటుంది. ఆ నీటిని వివిధ ఫ్యాక్టరీల అవసరాలకు, గార్డెనింగ్, తోటలు, పంటలకు కూడా వినియోగించవచ్చు. నిర్మాణ రంగానికి క్యూరింగ్‌లో కూడా వాడవచ్చు. తాగేందుకు, ఆహార పదార్థాల్లో కలిపేందుకు మినహా ఇతర ఏ అవసరాలకైనా వినియోగించడానికి అనువుగా ఎస్టీపీల శుద్ధి చేసిన నీరు ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

ఆహార భద్రతకు 'క్యూర్' ఏది? – హోటళ్లు, రెస్టారెంట్లలో యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘనలు!



హైదరాబాద్: హైదరాబాద్ మహానగర పరిధిలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర ఆహారం విక్రయించే వ్యాపార సంస్థలు భద్రతా నిబంధనలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. మాల్స్ నుంచి డార్క్ స్టోర్ల వరకు లోపాలు వెలుగులోకి వస్తున్నాయి. నిలిపి వేసిన లైసెన్సును పునరుద్ధరించుకోవాలంటే సంస్థల తీరులో పూర్తి స్థాయిలో మార్పులు రావాలి. కానీ దానికి బదులుగా, వారు తాత్కాలిక మార్పులు చేసి లైసెన్సులు పొందుతున్నారు.ఆ తర్వాత ఎటువంటి నిరంతర పర్యవేక్షణ ఉండడం లేదు. పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లలో కూడా తీవ్రమైన ఉల్లంఘనలు ఉంటున్నాయి. గడువు ముగిసిన ఆహార పదార్థాలు టన్నుల కొద్దీ బయట పడుతున్నాయి. కిచెన్‌లో అపరిశుభ్రత తాండవిస్తోంది. ఈగలు, ఎలుకలు, బొద్దింకలు అక్కడే నివాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. సిబ్బందికి కనీస శిక్షణ ఉండటం లేదు.ఇటీవల టీజీసేఫ్ మెహిదీపట్నం, ఖైరతాబాద్, మాదాపూర్, గచ్చిబౌలిలోని వివిధ స్వీట్ షాపులు, హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించింది. ఉల్లంఘనలు ఉండడంతో అనేక సంస్థల లైసెన్సులను సస్పెండ్ చేసింది. ఈ లోపాలను సరిదిద్దుకోవాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. చర్యలు చాలా వరకు నామమాత్రం గానే ఉండటంతో ఈ సంస్థలన్నీ తిరిగి తెరుచుకున్నాయి. వాస్తవానికి లోపాలు బయట పడకుండా ఉండాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరం. కానీ సిబ్బంది కొరత వల్ల అది సాధ్యం కావడం లేదు.సవాలుగా మారిన సిబ్బంది కొరతక్యూర్‌తో పాటు మొత్తం అన్ని ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర సంస్థలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించడానికి సుమారు 290 మంది ఆహార తనిఖీ అధికారులు అవసరం ఉంది. కానీ కేవలం 103 పోస్టులు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ఇందులో 44 మంది మాత్రమే పని చేస్తున్నారు. మహానగర ప్రాంతంలో రెస్టారెంట్లు, హోటళ్ల నుంచి చిన్న తినుబండారాలు, వీధి ఆహార బండ్ల వరకు 40,000 – 50,000 సంస్థలు ఉన్నాయి.వాటిని పర్యవేక్షించడానికి కేవలం 15 మంది సిబ్బంది మాత్రమే అందుబాటులో ఉన్నారు. టీజీసేఫ్ ఏర్పాటు తర్వాత స్థానిక పోలీసులు, ఆహార తనిఖీ అధికారులు, ఇతర సిబ్బంది బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. వారు ఉల్లంఘనలను గుర్తించి లైసెన్సులను నిలిపివేయడం, షోకాజ్ నోటీసులు జారీ చేయడం వరకే చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పకడ్బందీగా దృష్టి పెట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2029లోనే : బీజేపీ ఎంపీ లక్ష్మణ్



హైదరాబాద్ :తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలు 2029లోనే జరుగుతాయని రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్? తెలిపారు. కుదిరితే ఐదు నెలలు రాష్ట్రపతి పాలన విధించవచ్చని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత అసెంబ్లీ గడువు కాలం 2028 డిసెంబరు వరకే ఉంది. కానీ ఎన్నికల సమయం పొడిగిస్తే ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగే అవకాశం కూడా ఉంది. అత్యవసర పరిస్థితుల కారణాలతో రాష్ట్రంలో ఆర్టికల్ 352 ప్రకారం రాష్ట్రపతి పాలన విధించే అవకాశం కూడా ఉంటుంది.ఇప్పుడు ఆమోదం కాకపోతే జనాభా ప్రాతిపదికనేడీలిమిటేషన్ అనేది సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి జరుగుతుందన్నారు. డిసెంబర్ వరకు డీలిమిటేషన్ బిల్లును పార్లమెంట్?లో ఆమోదించకపోతే జనాభా మేరకు సీట్ల పెంపు చేయాల్సి వస్తుందన్నారు. జీడీపీ ఆధారంగా సీట్లు పెంచాలని రేవంత్‌రెడ్డి కోరుతున్నారని, ఏటా జీడీపీ మారుతుంటే ఎంపీ సీట్లను మార్చడం సాధ్యమా? అని ప్రశ్నించారు. పన్నెండేళ్లలో మోదీ సర్కార్ ఎలాంటి అవినీతి ఆరోపణలు ఎదుర్కోలేదన్న లక్ష్మణ్ బీజేపీ ప్రభుత్వం ఏ బిల్లు పెట్టినా కాంగ్రెస్ అడ్డుకుంటుందన్నారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లును మోదీ సర్కార్ ప్రవేశపెట్టిందని అన్నారు. మహిళా బిల్లును అడ్డుకున్న నేతలు వివిధఎన్నికల్లో ఓడిపోయారని చెప్పారు.నవంబర్ 30 నుంచి పార్లమెంట్ సమావేశాలుమహిళా రిజర్వేషన్లు, లోక్‌సభ స్థానాల పునర్వ్యవస్థీకరణ(డీలిమిటేషన్)కు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదింపచేయడానికి బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో నవంబర్ 30 నుంచి లోక్‌సభ, డిసెంబర్ 2 నుంచి రాజ్యసభ సమావేశాలను పునఃప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 03 నే ఉభయ సభలను ముగించే అవకాశం ఉందన్నారు.ఆగస్టు 13 నుంచి నిరవధిక వాయిదాఅత్యవసర ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహించేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీంతో ఏ బిల్లులను ప్రవేశపెడతారనే విషయంపై తీవ్ర ఆసక్తి నెలకొంది. ఆగస్టులో వాయిదాపడిన పార్లమెంట్ సమావేశాల కొనసాగింపు బులిటెన్?లను గురువారం రాత్రి లోక్‌సభ, రాజ్యసభలు వేర్వేరుగా విడుదల చేశాయి. ఆగస్టు 13న నిరవధికంగా ఉభయసభలు వాయిదాపడగా అప్పటి నుంచి పార్లమెంటును రాష్ట్రపతి ప్రోరోగ్ చేయలేదు.

హైదరాబాద్ ఫిష్ మార్కెట్‌లో ఫుడ్‌సేఫ్టీ తనిఖీలు.. కుళ్లిన చేపల స్వాధీనం



హైదరాబాద్, నవంబర్ 27:

నగరంలోని కవాడిగూడ రాంనగర్ చేపల మార్కెట్‌లో ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఫుడ్‌సేఫ్టీ, వెటర్నరీ అధికారులు, పోలీసులు సంయుక్తంగా చేపట్టిన సోదాల్లో కుళ్లిన చేపలు బయటపడ్డాయి. దుకాణాల్లో నిల్వ ఉంచిన కుళ్లిన చేపలను గుర్తించిన అధికారులు... అక్కడికక్కడే స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారుల వద్ద కేవలం ట్రేడ్ లైసెన్సులు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. తప్పనిసరిగా ఉండాల్సిన ఫుడ్‌సేఫ్టీ లైసెన్స్ లేదని అధికారులు తేల్చారు. కుళ్లిన చేపలు విక్రయించే వ్యాపారులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి చేపల వ్యాపారి తప్పనిసరిగా ఫుడ్‌సేఫ్టీ లైసెన్స్ తీసుకో వాలని అధికారులు ఆదేశాలు చేశారు.సోదా లపై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో చేపల మార్కెట్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. బేగంబజార్, రామ్‌నగర్ చేపల మార్కెట్లలో తనిఖీలు చేస్తున్నామని.. చేపల నాణ్యత, నిల్వ విధానాల పై ప్రత్యేక పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. చాలామందికి ఫుడ్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్ లేదని.. లేని వారికి నోటీసులు ఇచ్చామన్నారు. చేపలను తాజాగా ఉంచేందుకు రసాయనాలు వాడుతున్నారా అనే కోణంలో తనిఖీలు చేశామని వెల్లడించారు. ఫార్మాలిన్ వినియోగంపై చాపలను ఎస్ఎఫ్ఎల్ ద్వారా టెస్ట్ చేశామని.. చేపల విక్రయ కేంద్రాల్లో అపరిశుభ్రతను గుర్తించామని అన్నారు. కూలిన చేపలను గుర్తించి ధ్వంసం చేయడానికి పంపించామని తెలిపారు.

జగిత్యాలలో నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



జగిత్యాల, నవంబర్ 27:

స్థానిక ప్రభుత్వ నర్సింగ్ కళాశాల హాస్టల్‌లో విద్యార్థిని నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో సహచర విద్యార్థినులు వెంటనే స్పందించి.. కళాశాల యాజమాన్యా నికి సమాచారం అందించారు. దీంతో ఆమెను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించింది. అయితే తోటి విద్యార్థులు, అధ్యాపకుల వేధింపుల కారణంగానే తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితురాలు ఆరోపించింది.ఈ వేధింపులపై ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. వారికి ఫిర్యాదు చేయడంతో.. తనను మరింత వేధింపులకు గురి చేశారని పేర్కొంది. తనను అసభ్య పదజాలంతో దూషిస్తూ మానసికంగా వేధించారని వెల్లడించింది. అయితే ఈ ఘటన బయటకు రాకుండా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించేలా ఒత్తిడి చేశారంటూ నర్సింగ్ కళాశాల యాజమాన్యంపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కళాశాల యాజమాన్యాన్ని నర్సింగ్ విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

ఏపీ పల్నాడు వాటర్ గ్రిడ్ నిర్మిస్తుంటే తెలంగాణకు తెల్వక పోవడం ఆశ్చర్యకరం?



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పల్నాడు వాటర్ గ్రిడ్ ను నిర్మిస్తుంటే తెలంగాణ ప్రభుత్వానికి తెలువక పోవడం ఆశ్చర్యకరమని రిటైర్డ్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్‌రెడ్డి , జనరల్ సెక్రటరీ తన్నీరు వెంకటేశం అన్నారు. హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వాటర్ గ్రిడ్‌కు ఇప్పటికే 100కోట్ల రూపాయల వర్క్ జరిగిందని తెలిపారు.కేఆర్ఎంబీ అనుమతి లేకుండా నాగార్జునసాగర్ నుంచి ఏపీ నీటిని తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇరు రాష్ట్రాల ఒప్పందం ప్రకారం కేఆర్ఎంబీ సమావేశంలో నిర్ణయించిన మేరకే నీటిని తరలించేందుకు అవకాశముండగా ఏపీ అక్రమంగా నీటిని తరలించడం శోచనీయమని అన్నారు.సాగర్‌లో ప్రస్తుతం 40 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయని, అవి రెండు రాష్ట్రాల త్రాగు నీటి కోసమే వాడుకోవాలన్నారు. కేఆర్ఎంబీ సమావేశం కాకుండానే రైట్ కెనాల్ నుంచి నీటిని తీసుకోవడం సరైనది కాదని వెల్లడించారు . రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు నీటిని ప్లాన్ ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా వాడుకోవడం మంచిది కాదని సూచించారు. రెండు రాష్ట్రాల మధ్య సఖ్యత ఉంటే కేఆర్ఎంబీ ఎందుకని ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ ముందు నుంచే ప్రణాళికబద్ధంగా ప్రాజెక్టులను నిర్మించుకుంటూ గోదావరి, కృష్ణానదులపై నీటి వాటా కోసం డిమాండ్ చేస్తూ వస్తుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం కూడా వెంటనే కేఆర్ఎంబీ సమావేశాన్ని , అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం డ్యామ్ నుంచి పోతిరెడ్డిపాడు విషయం కూడా తేల్చాలని కోరారు. పల్నాడు వాటర్ గ్రిడ్‌కు రోజుకు మూడు టీఎంసీల నీటిని తరలించేలా ప్లాన్ చేశారని వెల్లడించారు. ఏ కొత్త ప్రాజెక్టైన కేఆర్ఎంబీ అనుమతి అవసరమని పేర్కొన్నారు.

తొలిదశ పంచాయతీ ఎన్నికలు – స్వగ్రామాల్లోనే వైఎస్సార్‌సీపీ నేతలకు షాక్



అమరావతి:తొలిదశ పంచాయతీ ఎన్నికలు పలు చిత్రవిచిత్రాలకు వేదికయ్యాయి. స్వగ్రామాల్లోనే వైఎస్సార్సీపీ నేతలకు పరాజయాలు ఎదురుకాగా టీడీపీ నేతలకూ కొన్నిచోట్ల అదే పరిస్థితి తలెత్తింది. ఒకట్రెండు ఓట్లతో కొన్నిచోట్ల తలరాతలు తారుమార య్యాయి. మరికొందరికి లాటరీ, టాస్‌లలో విజయాలు దక్కాయి.593 ఓట్ల తేడాతో సర్పంచిగా : పల్లె పోరు తొలిదశలో ఆసక్తికర ఘటనలు జరిగాయి. వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు స్వగ్రామమైన పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ గ్రామంలో టీడీపీ మద్దతుదారు గుంటు హేమలత విజయం సాధించారు. ఆమె వైఎస్సార్సీపీ మద్దతుదారు, సీదిరి అప్పలరాజు సోదరుడు చిరంజీవి సతీమణి పార్వతిపై 593 ఓట్ల తేడాతో సర్పంచిగా గెలిచారు. వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్వగ్రామం పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం వేల్పూరులో కూటమి బలపరిచిన టీడీపీ మద్దతుదారు సాధినేని హనుమాయమ్మ 3,791 ఓట్ల తేడాతో కాంగ్రెస్ మద్దతుదారుపై విజయం సాధించారు.జనసేన మద్దతుదారుకే విజయం : పల్నాడు జిల్లా ఈపూరు మండలం కొచ్చెర్లలో జనసేన మద్దతుదారు సుప్రజ 2,572 ఓట్ల ఆధిక్యంతో సర్పంచిగా గెలిచారు. ఇక్కడ ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు, సుప్రజకు మధ్య పోటీ కొనసాగగా జనసేన మద్దతుదారునే విజయం వరించింది. నెల్లూరు జిల్లా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నివసించే వింజమూరు మేజర్ పంచాయతీలో టీడీపీ బలపర్చిన అభ్యర్థి కొర్రపాటి పీరూసాహెబ్ ఓటమి పాలయ్యారు. ఇక్కడ వైఎస్సార్సీపీ మద్దతుదారు ఆనంగి వెంకట కృష్ణయ్య 2 వేలకు పైగా మెజారిటీతో గెలిచారు.319 ఓట్ల ఆధిక్యంతో విజయం : ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం కామేపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోదరుడు గంటా చిరంజీవి సర్పంచిగా గెలుపొందారు. టీడీపీ రెబల్‌గా పోటీ చేసిన చాగంటి వెంకట రమణమ్మపై 319 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం పాత ఇంజరం సర్పంచిగా టీడీపీ బలపరిచిన, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద సతీమణి చెల్లి శేషకుమారి గెలిచారు. ఆమె గతంలోనూ సర్పంచిగా పని చేశారు. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఎండపల్లి సర్పంచిగా వైఎస్సార్సీపీ మద్దతుతో 85 ఏళ్ల వృద్ధురాలు మోరంపూడి నాగ శిరోమణి విజయం సాధించారు. ఆమె కుమారుడు, గ్రామ వైఎస్సార్సీపీ నాయకుడు మోరంపూడి శ్రీను ఎన్నికల సమయంలో ఓ కేసులో రిమాండ్‌కు వెళ్లారు. ఈ క్రమంలో శిరోమణి అనారోగ్యం పాలవడంతో విజయవాడ ఆసుపత్రిలో చేరారు. ఆమె చికిత్స పొందుతున్న ఫొటోలు, వీడియోలతో వారి మద్దతుదారులు గ్రామంలో ప్రచారం చేసి సానుభూతి కూడగట్టారు. రిమాండ్‌కు వెళ్లిన శ్రీను 2019 వరకు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు. ఆ తర్వాత వైఎస్సార్సీపీలో చేరారు.ఇద్దరికీ చెరో 350 ఓట్లు : శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం మసాఖపురం పంచాయతీలో టీడీపీ బలపర్చిన అభ్యర్థి ఆశి మాధవరావు వైఎస్సార్సీపీ మద్దతుదారు నగిరెడ్ల చిరంజీవిపై లాటరీలో గెలిచారు. ఈ పంచాయతీలో ఇద్దరికీ చెరో 350 ఓట్లు రావడంతో అధికారులు లాటరీ తీయగా మాధవరావును విజయం వరించింది. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం పులేటిపల్లి పంచాయతీలో వైఎస్సార్సీపీ మద్దతుదారు సోమశేఖర్, టీడీపీ మద్దతుదారు వీరప్పగారి ముత్యాలప్పకు సమాన ఓట్లు రావడంతో అధికారులు టాస్ వేశారు.పంచాయతీ సర్పంచ్‌గా టీడీపీ మద్దతుతో గడసాన కాంతమ్మ, కోనసీమ జిల్లా కమిని పంచాయతీ సర్పంచ్‌గా టీడీపీ మద్దతుదారు చిన్న మోహన్‌రావు రెండేసి ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

విజయవాడ మేయర్‌గా వంగవీటి రాధాకృష్ణ బాధ్యతల స్వీకరణ



విజయవాడ, నవంబర్ 27:
విజయవాడ మేయర్‌గా వంగవీటి రాధాకృష్ణ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేసిన అనంతరం తన ఛాంబర్‌లో అడుగు పెట్టారు. శానిటేషన్, హెల్త్ సమస్యల పరిష్కారం కోసం డ్రైవ్ చేపట్టేలా తొలి ఫైల్‌పై రాధాకృష్ణ సంతకం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. విజయవాడ నగర మేయర్‌గా ఇవాళ బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు. పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని, వన్ టౌన్ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న, కార్పొరేటర్లు అందరి సమక్షంలో బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.ప్రజలు తమ మీద నమ్మకంతో ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తమ పనితీరు ఉంటుందని మేయర్ వెల్లడించారు. ప్రజలందరి నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టేలా పనిచేస్తామని స్పష్టం చేశారు. విజయవాడ నగర సమస్యల మీద ప్రతి ఒక్కరూ దృష్టి సాధిస్తామని చెప్పారు. ఎంపీ, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, బోండా ఉమామహేశ్వర రావు, సుజనా చౌదరితో సమన్వయ పరుచుకు ఎంటూ కార్పొరేటర్లందరితో కలిసి విజయవాడను ఎక్కడా సమస్యలు లేకుండా ఒక పరిష్కార దిశగా తీసుకెళ్తామని అన్నారు. శానిటేషన్, హెల్త్ మీద తొలి సంతకం పెట్టానని.. 30 రోజు డ్రైవ్ ప్లాన్ చేస్తున్నామని చెప్పారు. అధికారులతో రివ్యూ మీటింగ్ తర్వాత దాని పూర్తి కార్యాచరణ తెలియజేయనున్నట్లు మేయర్ వంగవీటి రాధాకృష్ణ పేర్కొన్నారు.

ఏపీ పోలీస్ శాఖలో 1,534 ఉద్యోగాలకు నోటిఫికేషన్



అమరావతి, నవంబర్ 27: ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్ర పోలీసు శాఖలో 1,534 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 378 ఎస్ఐ, 1,156 కానిస్టేబుల్ స్థాయి పోస్టుల భర్తీకి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 378 ఎస్ఐ పోస్టులలో 253 సివిల్ ఎస్ఐ, 116 ఏఆర్ రిజర్వ్ ఎస్ఐ, 9 ఎస్‌పీఎఫ్ ఎస్ఐ ఖాళీలు ఉన్నాయి. 1,156 కానిస్టేబుల్ విభాగంలో 542 సివిల్, 285 ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటితో పాటు ఫైర్‌మెన్ 158, పురుష వార్డర్లు 150, మహిళా వార్డర్ల విభాగంలో 21 పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది.నవంబర్ 27 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభంకానుండగా.. డిసెంబర్ 16 సాయంత్రం 5 గంటల వరకు చివరి గడువుగా విధించారు. 2027 జనవరి 31న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షను నిర్వహించనున్నారు. 2027 ఫిబ్రవరి 28న ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్ష జరగనుంది. ఈ పరీక్షలో ఉదయం పేపర్-1, మధ్యాహ్నం పేపర్-2 నిర్వహించనున్నారు. అలాగే ఎస్ఐ (గ్రూ, కమ్యూనికేషన్), సైంటిఫిక్ అసిస్టెంట్లు, డ్రైవర్, మెకానిక్ పోస్టుల భర్తీకి సంబంధించిన షెడ్యూల్‌ను త్వరలోనే వెల్లడిస్తామన్న బోర్డు తెలిపింది. ఈ ఉద్యోగాలకు సంబంధించిన పూర్తి వివరాలు, సిలబస్, అర్హతల కోసం అధికారిక వెబ్‌సైట్ చూడాలని అభ్యర్థులకు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సూచించింది.

దాల్మియా కేసులో ఈడీ చార్జ్ షీట్ దాఖలు – ఇక మిగిలింది భారతి సిమెంట్స్ వ్యవహారమే



అమరావతి :జగన్ అక్రమాస్తుల వ్యవహారంలో ఎట్టకేలకు ఈడీ 10వ ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేసింది. దాల్మియా సిమెంట్స్‌కు సున్నపురాయి నిక్షేపాల కేటాయింపులో నిబంధనల ఉల్లంఘన, అక్రమ మార్గాల్లో నిధుల మళ్లింపు, పెట్టుబడుల వ్యవహారంపై ఈడీ ప్రత్యేక హోదా ఉన్న సీబీఐ ప్రధాన న్యాయస్థానంలో అభియోగపత్రం సమర్పించింది. ఇందులో ప్రధాన నిందితుడిగా జగన్‌తోపాటు విజయసాయిరెడ్డి, దాల్మియా తదితరులను చేర్చింది. హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ 2011లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కూడా ఈసీఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది.ఇందులో భాగంగా సీబీఐ 11 అభియోగపత్రాలు దాఖలు చేయగా, ఈడీ 9 కేసుల్లో మాత్రమే వేసింది. దాల్మియా, భారతి సిమెంట్స్‌లపై అభియోగపత్రాలను దాఖలు చేసినప్పటికీ సాంకేతిక అభ్యంతరాలతో కోర్టు వాటిని వెనక్కి పంపింది. కాగా దాల్మియా కేసులో అభ్యంతరాలను సరిదిద్ది ఈడీ మరోసారి అభియోగపత్రం దాఖలు చేసింది. ప్రస్తుతం ఇది కోర్టు పరిశీలనలో ఉంది. అన్ని పత్రాలపై న్యాయస్థానం సంతృప్తి చెందితే విచారణ నిమిత్తం నిందితులకు సమన్లు జారీ చేయనుంది.అడ్డదారుల్లో సున్నపురాయి లీజులు : వైఎస్సార్ కడప జిల్లా మైలవరం మండలం తలమంచిపట్నం, నవాబ్‌పేటలో 407 హెక్టార్లలో సున్నపు రాయి లీజులను అప్పటి వైఎస్సార్ ప్రభుత్వం అడ్డదారుల్లో కట్టబెట్టినందుకు ప్రతిఫలంగా దాల్మియా సిమెంట్స్ రూ.95 కోట్ల ముడుపులను పెట్టుబడుల పేరుతో జగన్ కంపెనీల్లోకి మళ్లించిందని దర్యాప్తులో ఈడీ తేల్చింది. భారతి సిమెంట్స్‌లో దాల్మియా వాటాలను ఫ్రెంచి కంపెనీకి విక్రయించడంతో రూ.146.58 కోట్లు వచ్చాయి. అందులో లాభంపై పన్ను మినహాయించి మిగిలిన సొమ్ము రూ.139 కోట్లు ముందుగా కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా జగన్‌కు హవాలా మార్గంలో అందజేసే ప్రయత్నాలు జరిగాయని వెల్లడించింది.ఐటీ విభాగం స్వాధీనం చేసుకున్న పెన్‌డ్రైవ్ ద్వారా సేకరించిన సమాచారం మేరకు రూ.55 కోట్లు హవాలా రూపంలో అందజేసిందని తెలిపింది. దాల్మియాకు ఇచ్చిన లీజుల్లో రూ.704 కోట్ల విలువైన సున్నపురాయి తవ్వినట్లు ఈడీ తేల్చింది. లీజులు దక్కించుకోవడంలో భాగంగా సజ్జల కుటుంబసభ్యులు డైరెక్టర్లుగా ఉన్న ఈశ్వర్ సిమెంట్స్‌కు చెల్లించిన రూ.2.14 కోట్లు మనీలాండరింగ్‌లో భాగమేనని పేర్కొంది. ఈ కేసుల్లో ఇప్పటికే జగన్ సంస్థలు, దాల్మియా సిమెంట్స్‌కు చెందిన భూములను జప్తు చేసింది.భారతి సిమెంట్స్ వ్యవహారమే మిగిలింది : జగన్ కేసుల్లో సీబీఐ దాఖలు చేసిన 11 కేసులకుగాను ఈడీ 10 కేసుల్లో అభియోగపత్రాలు దాఖలు చేసింది. ఇక భారతి సిమెంట్స్ వ్యవహారమే మిగిలింది. భారతి సిమెంట్స్‌కు కడప జిల్లాలో 2,037 ఎకరాల లీజును కట్టబెట్టడంలో అధికారులు రాజభక్తి చాటుకున్నారని ఈడీ తేల్చింది. ఇక్కడ లీజు కోసం అంబుజా సిమెంట్స్ ముందే దరఖాస్తు చేసుకున్నా దాన్ని తప్పించి భారతి సిమెంట్స్‌కు ఇచ్చారు. కడప జిల్లా ఎర్రగుంట్ల, తిప్పలూరు, టి.సుంకేశుల గ్రామాల పరిధిలో సున్నపురాయి నిల్వలను గుర్తించి అంబుజా సిమెంట్స్ ప్రాస్పెక్టింగ్ లీజు పొంది కార్యకలాపాలు మొదలుపెట్టింది.దీన్ని పొడిగించాలన్న దరఖాస్తును అప్పటి వైఎస్ ప్రభుత్వం పక్కన పెట్టి కుమారుడి కంపెనీకి అడ్డదారుల్లో కట్టబెట్టింది. లీజులతోపాటు ఓబీసీ బ్యాంకు నుంచి పొందిన రుణం, పైసా పెట్టుబడి లేకుండా రూ.446 కోట్లు కొల్లగొట్టిన వైనాన్ని సీబీఐ, ఈడీలు అభియోగపత్రాల్లో పేర్కొన్నాయి. దీనిపై 2018లోనే ఈడీ జగన్, భారతిరెడ్డిలతోపాటు 19 మందిపై ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేసినా కొన్ని అభ్యంతరాలతో తిరస్కరించడంతో ఈడీ వాటిని సవరించి త్వరలో దాఖలు చేయనుంది.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల దాష్టీకం - కుప్పంలో టీడీపీ కార్యకర్త దుర్మరణం



అమరావతి, నవంబర్ 27:సర్పంచిగా ఎవరు గెలిచారో అని చూసేందుకు ఆసక్తిగా వచ్చిన ఓ పెద్దాయన వైఎస్సార్సీపీ శ్రేణుల వీరంగానికి బలైపోయాడు. కౌంటింగ్ ప్రక్రియను చూసేందుకు ఉత్సాహంగా వచ్చి కారు కింద నుజ్జునుజ్జు అయిపోయాడు. ఈ విషాద ఘటన చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగింది. వానగుట్టపల్లి పంచాయతీ సర్పంచిగా వైఎస్సార్సీపీ మద్దతుదారు గెలిచారు. టీడీపీ కార్యకర్తలు రీకౌంటింగ్‌కు పట్టుబట్టగా అధికారులపై వైఎస్సార్సీపీ కార్యకర్తలు రాళ్లు రువ్వారు. ఈ ఘర్షణల్లో కారు కింద పడి ఓ టీడీపీ కార్యకర్త చనిపోయారు.వైఎస్సార్సీపీ వర్గీయుల దాష్టీకం : చిత్తూరు జిల్లా కుప్పంలో వైఎస్సార్సీపీ వర్గీయుల దాష్టీకానికి ఓ టీడీపీ కార్యకర్త బలయ్యారు. కుప్పం మండలం వానగుట్టపల్లి పంచాయతీలో వైఎస్సార్సీపీ రెబల్ అభ్యర్థి అనిత 42 ఓట్లతో గెలిచారు. టీడీపీ మద్దతుదారైన సర్పంచి అభ్యర్థి సత్య వర్గీయులు రీకౌంటింగ్‌కు పట్టుబట్టారు. కౌంటింగ్ కేంద్రంలోని సిబ్బంది విషయాన్ని రూట్ అధికారి వెంకటేష్, జోనల్ అధికారి సంధ్య దృష్టికి తీసుకెళ్లారు. వారు అక్కడకు చేరుకోగానే ఫలితాన్ని తారుమారు చేయడానికి వచ్చారని ఆరోపిస్తూ వైఎస్సార్సీపీ కార్యకర్తలు రాళ్లు రువ్వారు. లోపల ఉన్న సిబ్బందిపైనా దాడికి వెళ్లగా పోలీసులు అడ్డుకుని తలుపులు మూసేశారు.కిలోమీటరు మేర ఆపకుండా : చంపేస్తారనే భయంతో డ్రైవర్ వాహనాన్ని వేగంగా నడిపారు. ఈ క్రమంలో నలుగురు టీడీపీ కార్యకర్తలు కిందపడి గాయాలతో తప్పించుకున్నారు. వానగుట్టపల్లి పంచాయతీ జంపనూరుకు చెందిన 60 ఏళ్ల రాజేంద్ర కారు కింద చిక్కుకుపోయారు. వైఎస్సార్సీపీ శ్రేణులు వాహనాన్ని వెంబడించడంతో డ్రైవర్ దాదాపు కిలోమీటరు మేర ఆపకుండా వెళ్లారు. అంతదూరం కారు ఈడ్చుకెళ్లడంతో కాలు తెగడంతోపాటు శరీరం ఛిద్రమై రాజేంద్ర అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరోవైపు వైఎస్సార్సీపీ వర్గీయుల దాడిలో హెడ్ కానిస్టేబుల్ మురుగేష్ తలకు గాయమైంది. నటరాజ్, దిల్లీ, గుణశేఖర్ అనే కానిస్టేబుళ్లతో పాటు మహిళా కానిస్టేబుల్ భువనేశ్వరి కూడా గాయపడ్డారు.కుప్పం వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ భరత్ మార్గదర్శకత్వంలోనే వానగుట్టపల్లిలో రాళ్లదాడి జరిగిందని టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆరోపించారు. భరత్ ప్రోద్బలంతోనే కుప్పంలో వైఎస్సార్సీపీ అల్లరిమూకలు రెచ్చిపోయాయని ధ్వజమెత్తారు. రీ కౌంటింగ్ కోరితే దాడులకు దిగుతారా అని నిలదీశారు.

ఏపీలో డిప్యూటీ మేయర్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్.. డిసెంబరు 5న పోలింగ్



విజయవాడ, నవంబరు 27 : ఏపీలో పట్టణ స్థానిక సంస్థల పరోక్ష ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా నోటిఫికేషన్ విడుదల చేశారు. 4 మున్సిపల్ కార్పొరేషన్లు, 19 మున్సిపాలిటీలు/నగర పంచాయతీల పరోక్ష ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించారు. డిసెంబరు 5వ తేదీ ఉదయం 11 గంటలకు డిప్యూటీ మేయర్, వైస్ ఛైర్‌పర్సన్ పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డిసెంబరు 5వ తేదీన ఎన్నిక జరగకపోతే, మరుసటి రోజు డిసెంబరు 6వ తేదీన జరుపుతున్నట్లు ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. డిసెంబరు 1వ తేదీన లేదా అంతకుముందే ప్రత్యేక సమావేశాలకు సంబంధించి సభ్యులకు నోటీసులు జారీ చేశారు. శ్రీకాకుళం, కాకినాడ, మున్సిపాలిటీల వైస్ ఛైర్‌పర్సన్ పదవులకు కూడా డిసెంబరు 5వ తేదీనే ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ ముగిసిన ఈ స్థానిక సంస్థల ఓట్ల లెక్కింపు, ఫలితాలను నవంబరు 30వ తేదీన వెల్లడించనున్నారు. చేతులెత్తే పద్ధతిలో పరోక్ష ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, అధికారులు సహకరించాలని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా విజ్ఞప్తి చేశారు.

నెల్లూరులో ఎంపీపీ ఎన్నిక వాయిదా.. ఎంపీ గురుమూర్తియే కారణమంటూ టీడీపీ ఆరోపణలు



నెల్లూరు, నవంబర్ 19: జిల్లాలోని వెంకటగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. తిరుపతి ఎంపీ గురుమూర్తి జోక్యం వల్లనే ఎన్నిక వాయిదా పడిందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య తీవ్ర వాగ్వాదం తలెత్తడంతో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే..జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 8 ఎంపీటీసీ స్థానాలుండగా.. టీడీపీ, వైసీపీలు నాలుగు చొప్పున సమాన బలాన్ని కలిగి ఉన్నాయి. దీంతో ఎంపీపీ ఎన్నిక విషయంలో అసందిగ్ధత నెలకొంది. రెండు పార్టీలకు సమాన బలం ఉండడం వల్ల.. ఏ పార్టీకి చెందిన వారు ఎంపీపీ అవుతారన్న ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో.. వైసీపీ ఎంపీటీసీ ఒకరు.. టీడీపీకి మద్దతు ఇచ్చేందుకు అంగీకరించారు. ఈ క్రమంలో ఎంపీపీగా తమ అభ్యర్థే గెలుస్తారని టీడీపీ శ్రేణులు ధీమాగా ఉండగా.. ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది.మద్దతు ఇస్తానన్న వైసీపీ ఎంపీటీసీ వెనుకడుగు వేశారు. దీంతో టాస్ వేయాల్సిందిగా రిటర్నింగ్ అధికారి ఇరువర్గాలను కోరారు. కానీ టాస్ వేయడానికి టీడీపీ శ్రేణులు అంగీకరించలేదు. దీంతో ఎంపీపీ ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. కాగా..భయభ్రాంతులకు గురిచేశారని.. అందుకే ఆయన వెనుకడుగు వేశారని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎంపీ గురుమూర్తి, టీడీపీ ఎంపీటీసీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

కేబినెట్ భేటీ - కీలక అజెండా అంశాలపై చర్చ



అమరావతి, నవంబర్ 27:ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ భేటీ కొనసాగుతోంది. సీఎం క్యాంపు కార్యాలయంలో వర్చువల్ విధానంలో చర్చ జరుగుతోంది. మంత్రివర్గం ముందుకు దాదాపు 30 ప్రతిపాదిత అజెండా అంశాలు ఉన్నాయి. పెట్టుబడులకు భారీ ప్రోత్సాహం, అమరావతి నిర్మాణాలకు మరిన్ని నిధులు, పరిశ్రమలకు ఊతం, భూ సమస్యలకు పరిష్కారం ఇలా రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే కీలక అజెండా అంశాలపై కేబినెట్ చర్చిస్తోంది. మొత్తం 30 అంశాలతో సిద్ధమైన అజెండాలో కియా, అదానీ, సెయింట్ గోబైన్ సహా 6 సంస్థలు భారీ పెట్టుబడి ప్రతిపాదనలకు ప్రోత్సాహకాలు కల్పించే అంశం ప్రధానంగా ఉన్నట్లు సమాచారం.రైట్? టూ బిజినెస్ బిల్లు: పెనుకొండలో కియా రెండో ఆటోమొబైల్ ప్లాంట్, శ్రీకాకుళంలో అదానీ టైటానియం కాంప్లెక్స్, అచ్యుతాపురంలో సెయింట్ గోబైన్ గ్లాస్ తయారీ పరిశ్రమల ఏర్పాటుపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఎంఎస్ఎంఈలకు అనుమతుల సరళీకరణ కోసం రైట్ టూ బిజినెస్ బిల్లు, కోసలనగరం పారిశ్రామిక పార్కుకు రూ.1,500 కోట్ల రుణం, మూలపేటలో గ్రీన్‌ఫీల్డ్ కెమికల్ పార్కు ఏర్పాటుపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.కీలక నిర్ణయాలు: అమరావతిలో సచివాలయ నిర్మాణ వ్యయాన్ని రూ.6,641 కోట్లకు పెంచడం, హైకోర్టు, అసెంబ్లీ భవనాల పనులు, శాఖమూరులో అమరావతి సంగమం అభివృద్ధి, రాజధాని గ్రామాల్లో రూ.1,215 కోట్ల మౌలిక వసతుల పనులపై చర్చిస్తున్నట్లు సమాచారం. మరోవైపు కోల్ ఇండియాతో ఏపీజెన్‌కో ఒప్పందాలు, శాఖమూరులో అమరావతి సంగమం ందం, సోలార్, పవన విద్యుత్, బయోగ్యాస్ ప్రాజెక్టులు, నిషేధిత భూముల జాబితా నుంచి అర్హమైన భూముల తొలగింపు, రైల్వేకోడూరులో భూ రికార్డుల సవరణ, మైక్రోసాఫ్ట్, గూగుల్ క్లౌడ్ సేవల వినియోగం వంటి అంశాలపైనా మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

మళ్లీ ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ

మూడేళ్ల తర్వాత తిరిగి నాయకత్వ బాధ్యతలు.. హార్దిక్ పాండ్యా నిష్క్రమణతో రోహిత్‌కు పగ్గాలు.. ఐదు టైటిళ్లు అందించిన సారథిపై యాజమాన్యం నమ్మకం



ముంబై ఇండియన్స్ అభిమానులకు శుభవార్త. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మరోసారి ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టు పగ్గాలు చేపట్టనున్నాడు. మూడు సంవత్సరాల విరామం తర్వాత తిరిగి కెప్టెన్సీ బాధ్యతలు అందుకోవడం క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 2027 ఐపీఎల్ సీజన్‌కు రోహిత్‌ను కెప్టెన్‌గా నియమిస్తూ ముంబై ఇండియన్స్ యాజమాన్యం శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరిగా గుర్తింపు పొందిన రోహిత్‌కు మరోసారి నాయకత్వ బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. **హార్దిక్ నిష్క్రమణతో మారిన సమీకరణాలు** 2024 ఐపీఎల్ సీజన్‌కు ముందు రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించి హార్దిక్ పాండ్యాకు బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. అయితే హార్దిక్ నాయకత్వంలో ముంబై ఇండియన్స్ ఆశించిన స్థాయిలో విజయాలు సాధించలేకపోయింది. మూడు సీజన్లలో కేవలం ఒక్కసారి మాత్రమే ప్లేఆఫ్స్‌కు చేరింది. 2026 సీజన్‌లోనూ జట్టు పేలవ ప్రదర్శనతో తొమ్మిదో స్థానానికి పరిమితమైంది. ఈ నేపథ్యంలో హార్దిక్ పాండ్యాను పంజాబ్ కింగ్స్‌కు ట్రేడ్ చేయగా, పంజాబ్ నుంచి ఆర్ష్‌దీప్ సింగ్ ముంబై జట్టులోకి వచ్చాడు. దీంతో ఖాళీ అయిన కెప్టెన్సీ బాధ్యతలను తిరిగి రోహిత్‌కు అప్పగించాలని యాజమాన్యం నిర్ణయించింది. **ఐదు టైటిళ్లతో అరుదైన రికార్డు** రోహిత్ శర్మ నాయకత్వంలో ముంబై ఇండియన్స్ ఐదుసార్లు ఐపీఎల్ విజేతగా నిలిచింది. 2013, 2015, 2017, 2019, 2020 సంవత్సరాల్లో జట్టుకు టైటిళ్లు అందించాడు. 2013లో మధ్యలో కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి తొలి ప్రయత్నంలోనే ముంబైకి టైటిల్ అందించడం అతడి నాయకత్వ ప్రతిభకు నిదర్శనం. 11 సీజన్ల పాటు జట్టును నడిపించిన రోహిత్ తన వ్యూహాలు, ఆటగాళ్లతో సమన్వయం, ఒత్తిడిలో ప్రశాంతంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. ఐదు టైటిళ్లతో ఎంఎస్ ధోనీతో కలిసి అత్యధిక ఐపీఎల్ టైటిళ్లు సాధించిన కెప్టెన్ల జాబితాలో కొనసాగుతున్నాడు. **అభిమానుల్లో కొత్త ఉత్సాహం** రోహిత్ తిరిగి కెప్టెన్ కావడంతో ముంబై ఇండియన్స్ అభిమానుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో అతడి నాయకత్వంలో జట్టు సాధించిన విజయాలను అభిమానులు గుర్తుచేసుకుంటున్నారు. ముంబై జట్టు యాజమాన్యం కూడా రోహిత్ అనుభవం, నాయకత్వ లక్షణాలు, యువ ఆటగాళ్లను ప్రోత్సహించే విధానంపై విశ్వాసం వ్యక్తం చేసింది. జట్టు 20వ ఐపీఎల్ సీజన్‌లోకి అడుగుపెడుతున్న తరుణంలో రోహిత్‌కు మళ్లీ బాధ్యతలు అప్పగించడం ప్రత్యేకతను సంతరించుకుంది. **మళ్లీ పూర్వ వైభవం సాధిస్తుందా?** గత ఆరు సీజన్లుగా ఐపీఎల్ టైటిల్‌కు దూరంగా ఉన్న ముంబై ఇండియన్స్‌కు రోహిత్ పునరాగమనం కొత్త ఆశలు కలిగిస్తోంది. జట్టులో జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ వంటి ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండటంతో సమతూకమైన జట్టును నిర్మించుకునే అవకాశం ఉంది. అయితే కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టడం ఒక ఎత్తయితే, జట్టును మరోసారి విజేతగా నిలపడం మరో ఎత్తు. ఆటగాళ్లందరినీ సమన్వయం చేసుకుంటూ సరైన వ్యూహాలతో ముందుకు సాగాల్సి ఉంటుంది. రోహిత్ అనుభవం ముంబైకి ఎంతవరకు ఉపయోగపడుతుంది? మరోసారి ఐపీఎల్ ట్రోఫీని అందించి అభిమానుల ఆశలను నెరవేరుస్తాడా? అన్నది 2027 సీజన్‌లో తేలనుంది.

టీ20 క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన జయదేవ్ ఉనద్కట్!

● 11వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి ప్రపంచ రికార్డు.. 26 బంతుల్లో 40 పరుగులు.. చేతన్ సకారియాతో కలిసి పదో వికెట్‌కు కీలక భాగస్వామ్యం



భారత క్రికెట్‌లో తన బౌలింగ్‌తో గుర్తింపు తెచ్చుకున్న సౌరాష్ట్ర కెప్టెన్ జయదేవ్ ఉనద్కట్ బ్యాటింగ్‌లోనూ అద్భుతం చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. సాధారణంగా 11వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే బౌలర్లు తక్కువ పరుగులకే పరిమితమవుతుంటారు. కానీ ఉనద్కట్ మాత్రం ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగుతూ 26 బంతుల్లో 40 పరుగులు సాధించాడు. దీంతో పురుషుల టీ20 క్రికెట్ చరిత్రలో 11వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. **ఆరు సంవత్సరాల రికార్డు బద్దలు** ఇప్పటివరకు ఈ రికార్డు ఇంగ్లండ్ ఆటగాడు డానీ బ్రిగ్స్ పేరిట ఉండేది. 2020లో బిగ్‌బాష్ లీగ్‌లో అడిలైడ్ స్ట్రైకర్స్ తరపున ఆడిన బ్రిగ్స్ హోబర్ట్ హరికేన్స్‌పై 18 బంతుల్లో అజేయంగా 35 పరుగులు చేశాడు. తాజాగా ఉనద్కట్ 40 పరుగులతో ఆ రికార్డును అధిగమించాడు. తన ఇన్నింగ్స్‌లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. కష్టాల్లో ఉన్న జట్టును ఆదుకోవడమే కాకుండా టీ20 చరిత్రలో తన పేరును చిరస్థాయిగా నిలుపుకున్నాడు. **చేతన్ సకారియాతో అద్భుత భాగస్వామ్యం** ఈ మ్యాచ్‌లో సౌరాష్ట్ర జట్టు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. 193 పరుగుల లక్ష్య ఛేదనలో ఒక దశలో 92 పరుగులకే తొమ్మిది వికెట్లు కోల్పోయింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన ఉనద్కట్, చేతన్ సకారియాతో కలిసి అద్భుతంగా పోరాడారు. చివరి వికెట్‌కు 49 బంతుల్లో 62 పరుగులు జోడించారు. టీ20 క్రికెట్‌లో పదో వికెట్‌కు నమోదైన అత్యధిక భాగస్వామ్యాల్లో ఇది సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచింది. అయితే వీరిద్దరి పోరాటం జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. **38 పరుగులతో తమిళనాడు విజయం** తొలుత బ్యాటింగ్ చేసిన తమిళనాడు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన సౌరాష్ట్ర 16.4 ఓవర్లలో 154 పరుగులకే ఆలౌటైంది. దీంతో తమిళనాడు 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఉనద్కట్ వ్యక్తిగత రికార్డు సాధించినప్పటికీ సౌరాష్ట్రకు ఓటమి తప్పలేదు. ఈ పరాజయంతో సౌరాష్ట్ర సూపర్ లీగ్ దశకు అర్హత సాధించే అవకాశాన్ని కోల్పోయింది. **రికార్డుల పుస్తకంలో ఉనద్కట్ పేరు** 35 ఏళ్ల జయదేవ్ ఉనద్కట్ భారత జట్టు తరపున టెస్టులు, వన్డేలు, టీ20లు ఆడాడు. ఐపీఎల్‌లోనూ పలు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ప్రధానంగా ఎడమచేతి మీడియం పేసర్‌గా గుర్తింపు పొందిన అతడు కీలక సమయంలో బ్యాట్‌తోనూ సత్తా చాటడం విశేషం. ఈ ప్రదర్శనతో దేశవాళీ క్రికెట్‌లో తన సత్తా మరోసారి నిరూపించుకున్నాడు. ఓటమి ఎదురైనా వ్యక్తిగతంగా సాధించిన ప్రపంచ రికార్డు మాత్రం ఉనద్కట్ కెరీర్‌లో ప్రత్యేక ఘనతగా నిలిచిపోనుంది.

ప్రపంచకప్‌లో వైభవ్‌కు చోటివ్వాలి!

● 2027 వన్డే ప్రపంచకప్‌కు ఎంపిక చేయాలంటూ శ్రీకాంత్ డిమాండ్.. 15 ఏళ్ల యువ సంచలనంపై ప్రశంసల వర్షం.. సెలెక్టర్లు ఇప్పటికైనా గుర్తించాలంటూ సూచన



భారత క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు మరోసారి మార్మోగుతోంది. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షిస్తున్న ఈ 15 ఏళ్ల కుర్రాడిని వచ్చే ఏడాది జరగనున్న వన్డే ప్రపంచకప్ జట్టులోకి తీసుకోవాలని భారత మాజీ క్రికెటర్, మాజీ చీఫ్ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. వైభవ్‌లో మూడు ఫార్మాట్లలోనూ రాణించే సామర్థ్యం ఉందని, అతడి ప్రతిభను గుర్తించి జాతీయ జట్టులో మరిన్ని అవకాశాలు కల్పించాలని సూచించారు. కేవలం భవిష్యత్తు ఆటగాడిగా చూడకుండా ఇప్పటి నుంచే పెద్ద వేదికలపై ఆడించేలా చర్యలు తీసుకోవాలని సెలెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. **53 బంతుల్లో 204 పరుగులు.. సంచలన ఇన్నింగ్స్** ఇటీవల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగాడు. కేవలం 53 బంతుల్లోనే 204 పరుగులు సాధించి క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో 28 సిక్సర్లు, ఏడు ఫోర్లు బాదాడు. కేవలం 28 బంతుల్లోనే శతకం పూర్తి చేయగా, 52 బంతుల్లో ద్విశతకాన్ని అందుకున్నాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యంత వేగంగా శతకం, ద్విశతకం సాధించిన ఆటగాడిగా పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. అతడి విధ్వంసకర ఇన్నింగ్స్‌తో ఇండియా-ఏ జట్టు ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. **మూడు ఫార్మాట్లలోనూ ఆడించాలి** వైభవ్ బ్యాటింగ్‌పై ముగ్ధుడైన శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ అతడిని అన్ని ఫార్మాట్లకు సరిపోయే ఆటగాడిగా అభివర్ణించారు. టెస్టు క్రికెట్‌లో వెంటనే ఆడించడానికి జట్టు యాజమాన్యం సిద్ధంగా లేకపోయినా కనీసం 15 మంది సభ్యుల జట్టులో చోటు కల్పించాలని సూచించారు. త్వరలో శ్రీలంకతో జరగనున్న వన్డే సిరీస్‌లోనూ అవకాశం ఇవ్వాలని కోరారు. యువ ఆటగాడిని తీర్చిదిద్దాలంటే పెద్ద టోర్నీల్లో ఆడించే ధైర్యం చేయాలని, 2027 ప్రపంచకప్ జట్టులో అతడికి స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వైభవ్ ఒంటిచేత్తో భారత్‌కు విజయాలు అందించే స్థాయికి ఎదుగుతాడని విశ్వాసం వ్యక్తం చేశారు. **సచిన్, కోహ్లీలతో పోలిక** వైభవ్ బ్యాటింగ్‌లో కేవలం బంతిని బలంగా బాదే శక్తి మాత్రమే లేదని, అద్భుతమైన టైమింగ్, ఆత్మవిశ్వాసం కూడా ఉన్నాయని శ్రీకాంత్ ప్రశంసించారు. మైదానంలో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఆడే విధానం అతడిలోని ప్రత్యేక ప్రతిభను తెలియజేస్తోందన్నారు. క్రికెట్ దేవుడిగా పేరొందిన సచిన్ టెండూల్కర్, కింగ్ విరాట్ కోహ్లీల తర్వాత వైభవ్ మరో గొప్ప ఆటగాడిగా ఎదిగే అవకాశం ఉందంటూ ప్రశంసించారు. అతడి ప్రతిభను గుర్తించకుండా ఇంకా అనుభవం కావాలంటూ అవకాశాలను పరిమితం చేయడం సరైన పద్ధతి కాదని అభిప్రాయపడ్డారు. **ప్రతిభకు తగిన అవకాశాలు దక్కేనా?** వైభవ్ ఇప్పటికే తన అసాధారణ ఆటతీరుతో దేశవాళీ క్రికెట్‌లో ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. ఐపీఎల్‌లోనూ తన సత్తా చాటుతూ భవిష్యత్తుపై భారీ అంచనాలు పెంచాడు. అయితే అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణించాలంటే తగిన అవకాశాలతో పాటు అనుభవం కూడా అవసరం. అతడిపై అధిక అంచనాలు, ఒత్తిడి పెంచకుండా సరైన మార్గదర్శకత్వం ఇవ్వడం జట్టు యాజమాన్యం బాధ్యత. మరోవైపు ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లను గుర్తించి ప్రోత్సహించడం సెలెక్టర్ల కర్తవ్యం. శ్రీకాంత్ చేసిన సూచనలను బీసీసీఐ, జట్టు యాజమాన్యం ఎంతవరకు పరిగణనలోకి తీసుకుంటాయో చూడాలి. 2027 ప్రపంచకప్‌లో వైభవ్‌కు చోటు దక్కుతుందా? భారత జెర్సీతో అంతర్జాతీయ వేదికపై మరోసారి తన బ్యాట్‌తో సంచలనాలు సృష్టిస్తాడా? అన్నది ఆసక్తికరంగా మారింది.

బౌలింగ్ యాక్షన్ మార్చిన బుమ్రా.. ఎందుకో తెలుసా?

న్యూజిలాండ్‌తో రెండో టెస్టులో కొత్త ప్రయోగం.. ఒక చేతిలో బంతితో రన్‌అప్.. ముందుగానే సాధన చేశాడన్న ఆకాష్ దీప్!



భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన బౌలింగ్‌లో చేసిన చిన్న మార్పు ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. న్యూజిలాండ్‌తో క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు బుమ్రా విభిన్నమైన రన్‌అప్‌తో బౌలింగ్‌కు రావడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. సాధారణంగా రెండు చేతులతో బంతిని పట్టుకొని, తనదైన ప్రత్యేక శైలిలో పరుగెత్తుకుంటూ వచ్చి బౌలింగ్ చేసే బుమ్రా.. ఈసారి ఒక చేతిలో బంతిని పట్టుకొని మరో చేతిని వేరుగా ఉంచి క్రీజు వైపు పరుగెత్తాడు. దీంతో అతడి బౌలింగ్ శైలిలో మార్పు ఎందుకు వచ్చిందన్న చర్చ మొదలైంది. **ఒక చేతిలో బంతితో కొత్త ప్రయోగం** బుమ్రా బౌలింగ్ యాక్షన్ ప్రపంచ క్రికెట్‌లోనే ప్రత్యేకమైనది. అతడి రన్‌అప్, బంతిని విడుదల చేసే విధానం బ్యాటర్లకు సవాలుగా నిలుస్తుంటాయి. అయితే రెండో టెస్టులో అతడు అనుసరించిన కొత్త విధానం అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా పరుగెత్తే సమయంలో రెండు చేతులను కలిపి ఉంచకుండా ఒక చేతిలోనే బంతిని పట్టుకొని బౌలింగ్‌కు సిద్ధమయ్యాడు. అతడి అడుగుల కదలికల్లోనూ స్వల్ప మార్పు కనిపించింది. బంతిని విడుదల చేసే సమయంలో మాత్రం సాధారణ బౌలింగ్ యాక్షన్‌లో పెద్దగా మార్పు కనిపించలేదు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో అభిమానులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. **ముందుగానే సాధన చేశాడన్న ఆకాష్ దీప్** బుమ్రా కొత్త బౌలింగ్ విధానంపై భారత జట్టు సహచరుడు ఆకాష్ దీప్ ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో ఈ మార్పుపై ప్రశ్నించగా.. బుమ్రా ప్రాక్టీస్ మ్యాచ్‌కు ముందే ఇలాంటి బౌలింగ్‌ను సాధన చేశాడని తెలిపాడు. అతడి మనసులో ఏదో ప్రత్యేకమైన ప్రణాళిక ఉండి ఉంటుందని, అందుకే ఈ విధంగా ప్రయత్నిస్తున్నాడని పేర్కొన్నాడు. బుమ్రా ఏం చేసినా ఒక ఆలోచనతోనే చేస్తాడని అతడిపై నమ్మకం వ్యక్తం చేశాడు. దీంతో ఈ మార్పు అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదని స్పష్టమవుతోంది. అయితే దాని వెనుక ఉన్న అసలు వ్యూహాన్ని బుమ్రా వెల్లడించలేదు. **వికెట్లు దక్కకపోయినా పరుగుల నియంత్రణ** రెండో టెస్టు తొలి రోజు బుమ్రా 19 ఓవర్లు బౌలింగ్ చేసి 37 పరుగులు మాత్రమే ఇచ్చాడు. నాలుగు ఓవర్లు మెయిడిన్లు వేశాడు. అయితే ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయాడు.

సహచర ఆటగాడిపైనే హర్షిత్ రాణా ఆగ్రహం!

షాబాజ్ అహ్మద్‌పై అసభ్య పదజాలం.. వైరల్‌గా మారిన వీడియో.. యువ పేసర్ తీరుపై అభిమానుల విమర్శలు



భారత యువ పేసర్ హర్షిత్ రాణా మరోసారి వివాదంలో చిక్కుకున్నాడు. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ సెమీఫైనల్‌లో శ్రీలంక-ఏతో జరిగిన మ్యాచ్ సందర్భంగా సహచర ఆటగాడు షాబాజ్ అహ్మద్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటన చర్చనీయాంశంగా మారింది. షాబాజ్‌ను ఉద్దేశించి హర్షిత్ అసభ్య పదజాలం ఉపయోగించినట్లు కనిపిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. **బంతి ఆపినా తగ్గని ఆగ్రహం** మ్యాచ్‌లో హర్షిత్ రాణా బౌలింగ్ చేస్తున్న సమయంలో శ్రీలంక బ్యాటర్ కొట్టిన బంతిని ఫీల్డింగ్ చేస్తున్న షాబాజ్ అహ్మద్ బౌండరీ వద్ద అడ్డుకున్నాడు. అయితే బంతిని తిరిగి విసరడంలో కొంత ఆలస్యం కావడంతో బ్యాటర్లు రెండు పరుగులు తీశారు. దీంతో అసహనానికి గురైన హర్షిత్.. షాబాజ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో అసభ్య పదజాలం ఉపయోగించినట్లు వీడియోలో వినిపించడంతో వివాదం మొదలైంది. **షాబాజ్ ప్రదర్శనపై ప్రశంసలు** అదే మ్యాచ్‌లో షాబాజ్ అహ్మద్ బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించాడు. 48 బంతుల్లో అజేయంగా 54 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు సిక్సర్లు ఉన్నాయి. బౌలింగ్‌లోనూ ఒక వికెట్ పడగొట్టాడు. జట్టు కోసం రెండు విభాగాల్లోనూ కష్టపడిన ఆటగాడిపై హర్షిత్ ఇలా వ్యవహరించడం సరికాదని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. **భారత్-ఏకు ఘోర పరాజయం** తొలుత బ్యాటింగ్ చేసిన భారత్-ఏ జట్టు 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 317 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో శ్రీలంక-ఏ జట్టు అద్భుతంగా ఆడింది. లసిత్ క్రూస్‌పుల్లె 116, సినెత్ జయవర్ధనే 105 పరుగులతో శతకాలు సాధించారు. దీంతో శ్రీలంక-ఏ జట్టు కేవలం 41.3 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. హర్షిత్ రాణా ఏడు ఓవర్లలో 61 పరుగులు ఇచ్చి ఒక వికెట్ మాత్రమే తీశాడు. **దూకుడుతో పాటు క్రమశిక్షణ అవసరం** క్రికెట్‌లో దూకుడు ఆటగాళ్లకు అవసరమే. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లు ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచేందుకు దూకుడుగా వ్యవహరిస్తుంటారు.

స్టార్‌డమ్ పక్కనపెట్టిన జగపతిబాబు.. వర్కర్లతో కలిసి భోజనం



సినిమాల్లో క్రూరమైన విలన్‌గా భయపెట్టే నటుడు జగపతిబాబు నిజ జీవితంలో మాత్రం ఎంతో ఆత్మీయంగా మెలుగుతాడు. వెండితెరపై ఎంతటి గంభీరమైన పాత్రలు పోషించినా బయట చాలా సరదాగా ఉంటాడు. చిత్ర పరిశ్రమలో అగ్ర నటుడిగా ఎంతో గుర్తింపు ఉన్నప్పటికీ ఎలాంటి స్టార్ డమ్ ప్రదర్శించడు. ప్రతి ఒక్కరితో సమానంగా కలిసిపోతూ తన ప్రత్యేకతను చాటుకుంటారు.
తాజాగా ఆయన పంచుకున్న ఒక దృశ్యం సోషల్ మీడియాలో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. తన వద్ద పనిచేసే వర్కర్లతో కలిసి ఆయన స్వయంగా భోజనం చేశాడు. పనివారి కోసం బయటి నుంచి ప్రత్యేకంగా రుచికరమైన ఆహారాన్ని తెప్పించాడు. అదే సమయంలో వారు తమ ఇళ్ల నుంచి తెచ్చుకున్న సాధారణ భోజనాన్ని తానే స్వయంగా ఎంతో ఇష్టంగా తిన్నాడు.
పనివారితో కలిసి సరదాగా మాట్లాడుతూ గడిపిన ఈ క్షణాలను ఆయన 'ఎక్స్' వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. హోదా, అంతస్తుల తేడాలు చూపించకుండా మనుషులకు విలువనిచ్చే ఆయన తీరును చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. సామాన్యులతో ఇంత సులువుగా కలిసిపోయే వ్యక్తిత్వం నిజంగా అరుదని ప్రశంసిస్తున్నారు. నటుడిగా ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఆయన నిరాడంబరతకు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం ఈ వీడియో ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతూ విస్తృతంగా ట్రెండ్ అవుతోంది.

'అలియాస్ రుక్మిణీ' ట్రైలర్ రిలీజ్

అమాయకపు కోర్టు స్టెనోగా నితిన్..



టాలీవుడ్ యువ కథానాయకుడు నితిన్ నటించిన సరికొత్త వింటేజ్ రొమాంటిక్ కామెడీ డ్రామా 'అలియాస్ రుక్మిణీ' థియేట్రికల్ ట్రైలర్ గురువారం విడుదలైంది. నేచురల్ స్టార్ నాని సమర్పణలో, 'యునానిమస్ ప్రొడక్షన్స్' పతాకంపై దీప్తి గంటా నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'దండోరా' ఫేమ్ మురళీకాంత్ దేవసోత్ దర్శకత్వం వహించారు. 2000 దశకం నాటి వింటేజ్ నేపథ్యంలో నడిచే ఈ కథలో నితిన్ లుక్, పాత్ర స్వభావం సరికొత్తగా ఆకట్టుకుంటున్నాయి.
ట్రైలర్ ప్రకారం.. నితిన్ ఇందులో 'కృష్ణ' అనే ఫ్యామిలీ కోర్టు స్టెనోగ్రాఫర్ పాత్రలో నటిస్తున్నారు. కళ్లద్దాలు పెట్టుకుని, పైకి ఎంతో అమాయకంగా, పద్ధతిగా కనిపించే ఈ యువకుడి వెనుక ఒక పెద్ద రహస్యం దాగి ఉంటుంది. ఇంట్లో వాళ్లు "కోరికలే గుర్రాలైతేనా.. ఇవి చదువుతున్నాడా?" అని కంగారు పడుతుంటే.. "చదవట్లేదు.. రాస్తున్నాడు!" అంటూ రివీల్ అయ్యే సీక్రెట్ నవ్వులు పూయిస్తోంది. తన అసలు గుర్తింపు దాచి, ఒక అమ్మాయి కలం పేరుతో ఆ పుస్తకాలు రాస్తున్నట్లు కథనం ద్వారా స్పష్టమవుతోంది. ట్రైలర్ ముగింపులో కథానాయిక ఆఫియా సయ్యద్.. "ఇప్పుడు మిమ్మల్ని ఏమని పిలవాలి? కృష్ణ అనా లేకపోతే రుక్మిణీ అనా?" అని అడిగే డైలాగ్ టైటిల్ వెనుక ఉన్న ట్విస్ట్‌పై మరింత ఆసక్తిని పెంచుతోంది.
ట్రైలర్‌లో చూపించిన పెళ్లిచూపుల సన్నివేశాలు చాలా సహజంగా, నేటి యువతను ఆకట్టుకునేలా ఉన్నాయి. వరుసగా ముగ్గురు తిరస్కరించిన తర్వాత నాలుగో పెళ్లిచూపులకు వెళ్లిన హీరో.. "నన్ను కలవడానికి మీరు ఎంతమందిని రిజెక్ట్ చేశారో తెలుసుకుందామని అడిగాను" అని చెప్పే సంభాషణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబరు 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జోమోన్ టి.జాన్ కెమెరా పనితనం, విజయ్ బుల్గానిన్ అందించిన నేపథ్య సంగీతం సినిమా వింటేజ్ ఫీల్‌ను మరింత పెంచాయి. తన కెరీర్‌లోనే ఇది ఉత్తమ చిత్రంగా నిలుస్తుందని నితిన్ ఇప్పటికే ధీమా వ్యక్తం చేశాడు.

తొలి చూపులోనే ఫిదా -ఆఫియా సయ్యద్



టాలీవుడ్ లో నేచురల్ స్టార్ నాని కొత్త కథలను ఎంకరేజ్ చేయడంలో ఎప్పుడూ ముందుంటారు. ఆయన సమర్పణలో నితిన్ హీరోగా వస్తున్న 'అలియాస్ రుక్మిణీ' ట్రైలర్ ఇప్పుడందరినీ ఆకట్టుకుంటోంది. అయితే ఈ ట్రైలర్‌లో నితిన్ సరసన కనిపించిన అమ్మాయి ఎవరనే చర్చ మొదలైంది. తొలిచూపులోనే తన సహజమైన నటనతో ఫిదా చేస్తున్న ఆ బ్యూటీ మరెవరో కాదు, ఆఫియా సయ్యద్. ఆమె బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. ఆ విశేషాలు చూద్దాం..
ఆఫియా సయ్యద్ సాధారణ కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయి కాదు. బాలీవుడ్‌లో ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత సాజిద్ నడియాద్వాలా మేనకోడలు ఆమె. అంత పెద్ద సినీ నేపథ్యం ఉన్నా, తనకంటూ సొంత గుర్తింపు తెచ్చుకోవాలనే ఆలోచనతో అడుగులు వేస్తోంది. ఇక అక్టోబర్ 2న విడుదలైన 'ప్రేమ్ కీతను' అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, ఇప్పుడు డిసెంబర్ 4న 'అలియాస్ రుక్మిణీ'తో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతోంది. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నితిన్ 'కృష్ణ' అనే ఫ్యామిలీ కోర్టు స్టెనోగా కనిపిస్తాడు. పైకి ఎంతో అమాయకంగా కనిపించే అతను, రహస్యంగా ఒక అమ్మాయి పేరుతో రొమాంటిక్ పుస్తకాలు రాస్తుంటాడు. ఆ కథలో 'రుక్మిణీ' అనే పేరుకు, ఆఫియా పాత్రకు ఉన్న లింక్ ట్రైలర్‌లో భలే ఫ్రెష్‌గా అనిపించింది. ఇక పెళ్లిచూపుల సీన్లలో నితిన్, ఆఫియా మధ్య వచ్చే సంభాషణలు యూత్‌కు ఇట్టే కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి

రాజకీయాలపై మక్కల్ సెల్వన్ మనసులో మాట!

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి స్టార్ డమ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. కోట్లాది మంది అభిమానులున్న బిగ్ స్టార్. హీరో అయినా? విలన్ అయినా? ఇంకెలాంటి పాత్ర అయినా? అందులో అభినయించాలంటే సేతుపతి ఉండాల్సిందే అంటారు. అతడి ట్యాలెంట్ చూసి ఫ్యూచర్ సూపర్ స్టార్ రజనీకాంత్ లా ఎదుగుతాడని కెరీర్ ఆరంభంలోనే మాట్లాడుకున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రాజకీయాలపై సేతుపతి మనసులో మాటను బయటపెట్టారు. చాలామంది నటులు సినిమాల్లో రాణించిన తర్వాత పాలిటిక్స్ వైపు అడుగులు వేస్తుంటారు. కానీ విజయ్ సేతుపతి ఆలోచన మాత్రం అందుకు భిన్నంగా ఉండటం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తనకు ప్రస్తుతానికి రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని సినిమాలే మొదటి ప్రాధాన్యత అని తేల్చి చెప్పారు. ఇతరుల కోసం కాకుండా మనస్ఫూర్తిగా ఏదైనా చేయాలనే తపన ఉంటేనే రాజకీయాల్లోకి రావాలని అభిప్రాయపడ్డారు. పేరు కోసమో? అధికారం కోసమో? పాలిటిక్స్‌లోకి వెళ్లే మనస్తత్వం తనది కాదని స్పష్టం చేశారు. సమాజంలోని సమస్యలపై స్పందించడం వేరు. రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండటం వేరు అని సేతుపతి అన్నారు. సాధారణ పౌరుడిగా తనకు నచ్చిన విషయాలపై మాట్లాడే హక్కు ఎప్పుడూ ఉంటుందన్నారు. సినిమా రంగంలో ఇంకా చేయడానికి చాలా ఉందని కొత్త కథలు, కొత్త పాత్రలతో ప్రేక్షకులను అలరించడమే లక్ష్యమని చెప్పుకొచ్చారు. తమిళనాడులో సినీ తారల రాజకీయ ఎంట్రీ ఎప్పుడూ హాట్ టాపిక్‌గానే ఉంటుంది. ఈ క్రమంలో విజయ్ సేతుపతి కూడా భవిష్యత్తులో పార్టీ పెడతారా లేక ఏదైనా పార్టీకి మద్దతు ఇస్తారా అనే ఊహాగానాలు గతంలో చాలాసార్లు వచ్చాయి. వాటన్నింటికీ సేతుపతి మాటలతో చెక్ పెట్టారు. తాను ఎవరికీ పోటీ కాదని.. తన దారి తనదేనని చెప్పకనే చెప్పారు.





'ఏఐ ట్రూత్ బాంబ్' పేరుతో సంచలన పోస్ట్ చేసిన ఆర్జీవీ

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ 'ఏఐ ట్రూత్ బాంబ్' పేరుతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐని ఉపయోగించే వ్యక్తులు, దానిని ఉపయోగించని వారిని భర్తీ చేస్తారని (రీప్లేస్ చేస్తారని) ఆయన స్పష్టం చేశారు. ఏఐ కారణంగా ఉద్యోగాలు పోతున్నాయన్న ఆందోళనపై తనదైన శైలిలో సుదీర్ఘ విశ్లేషణను సోషల్ మీడియాలో పంచుకున్నారు.
ఉద్యోగ రంగంలో ఏఐ ప్రభావంపై తన ఆలోచనలను పంచుకుంటూ.. "చాలా మంది ఉద్యోగులు ఏఐ తమ ఉద్యోగాలను దొంగిలిస్తోందని గట్టిగా అరుస్తున్నారు, కానీ నిజానికి వారే తమను తాము 'దొంగిలించుకుంటున్నారు'" అని వర్మ వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కోడ్ రాయడానికి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఐడియాల కోసం, అనలిస్ట్ డేటా విశ్లేషణకు చాట్‌జీపీటీ, క్లాడ్, మిడ్‌జర్నీ వంటి ఏఐ టూల్స్‌ను రహస్యంగా వాడుతున్నారని ఆయన వివరించారు. తాము కష్టపడి చేసినట్టుగా ఆ పనిని పైఅధికారుల ముందు ప్రెజెంట్ చేస్తున్నారని పేర్కొన్నారు. "ప్రతి ఒక్కరూ దీన్ని రహస్యంగా చేస్తున్నారు, కానీ ఎవరూ ఒప్పుకోవడం లేదు. అయితే, కంపెనీలకు ఈ విషయం గణాంకాల రూపంలో తెలిసిపోతుంది" అని వర్మ అన్నారు.

షార్ట్‌ఫిలింతో సత్తా చాటి..

ఆస్కార్ బరిలో తెలుగమ్మాయిలు



ఆస్కార్ పురస్కారాలకు ఇప్పటకే భారత్ నుంచి 'గోంధల్', 'అంగ్' ఉత్తమ చిత్రాల అంతర్జాతీయ చిత్రం విభాగంలో పరిశీలనకు ఎంపికైన సంగతి తెలిసిందే. అయిత మరో ఘు చిత్రం కూడా ఆస్కార్ అకాడమీ పరిశీలనకు అర్హత సాధించింది కన్నడ-తెలుగు షార్ట్ ఫిలిమ్ 'పంకజ'.. దర్శకురాలు అనూయ స్వామితో పాటు ప్రధాన పాత్రలో నటించిన హర్షిణి బోయళ్ల కూడా తెలుగు వారే కావడం విశేషం. ఈ ఇద్దరు బెంగళూరులో పుట్టి పెరిగారు. భాషలునేర్చుకోండి బెంగళూరులోని ఓ మురికి వాడలో నివసించే కుటుంబాల నేపథ్యంలో 'పంకజ'ను తెరకెక్కించారు. పంకజ అనే మహిళ.. కనిపించకుండా పోయిన తన భర్తను కుమార్తెతో కలిసి వెతికే క్రమంలో ఎదురైన అనుభవాలనే ఈ చిత్ర కథాంశం. ఈ షార్ట్ ఫిలిమ్. ప్రతిష్ఠాత్మక సన్‌డ్యాన్స్ ఫిలిం ఫెస్టివల్ సహా 40కిపైగా అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో ప్రదర్శితమైంది. రెయిన్‌డ్యాన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో విజేతగా నిలవడం ద్వారా ఆస్కార్ పరిశీలనకు అర్హత సాధించింది.

"MANA VISHWAM" vide PRGI Registration No. "TGTEL/26/A4450" Printed by SRI VENKATESWARA PRINTING SOLUTIONS, Published by Nameendla Pramod on behalf of Nameendla Pramod, printed at 11-1/B/42, BPM GREEN LANDS COLONY, PRVATHAPUR, MEDIPALLY MANDAL AND DIVISION, GHMC, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500098 and published at H No 2-96, Geesugonda, Gorrekunta editor Nameendla Pramod. Gmail- manavishwamtelugudaily@gmail.com, Cell- 6305638569